అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

బుధవారం 22 అక్టోబర్ 2025 పేజీలు : 04

పోలీసు అమరు వీరుల త్యాగాలు, ఆశయాలను స్ఫూర్తిగా చేసుకుని విధుల్లో పునరంకితమవుదాం

పోలీస్ సంస్కరణ దినోత్సవంల మాట్లాడుతున్న డివిజి.ఎస్పి, జిల్లా కలెక్టర్, పోలీస్ సంస్కరణ దినోత్సవం ల పాల్గొన్న జిల్లా కలెక్టర్, జిల్లా పోలీస్ శాఖ

- అనంతపురం రేంజ్ డి.ఐ.జి డాక్టర్ షిమోసి , జిల్లా ఎస్పీ పి.జగదీష్ సంయుక్త పిలుపు న- ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఆనంద్
- ప్రజలకు సేవ చేయడంలో పోలీసు, రెవెన్యూశాఖలు కీలకం
- జిల్లా పోలీసు హెడ్ క్వార్టర్స్ లో ఘనంగా పోలీసు అమరవీరుల సంస్మరణ దినం

అనంతపురం కలెక్టరేట్ అక్టోబర్ 21 ప్రభాతవార్త

సమాజ భద్రత, రక్షణల కోసం అసువులు బాసిన పోలీసు అమరవీరుల ఆశయాలను స్ఫూర్తిగా చేసుకుని విధుల్లో పునరంకితం అవుదామని అనంతపురం రేంజ్ డి.ఐ.జి డాక్టర్ షిమోసి, జిల్లా ఎస్పీ పి.జగదీష్ పిలుపునిచ్చారు. మంగళవారం జిల్లా పోలీసు కార్యాలయం ఆవరణలోని పోలీసు అమరవీరుల స్థూపం వద్ద పోలీసు అమరవీరుల సంస్మరణ దినాన్ని ఘనంగా నిర్వహించారు. ముందుగా సాయుధ బలగాల నుండీ డి.ఐ.జి, కలెక్టర్ , ఎస్పీలు గౌరవ వందనం స్వీకరించి అనంతరం ప్రసంగించారు. అనంతరం అనంతపురం రేంజ్ డి.ఐ.జి డాక్టర్ షిమోసి మాట్లాడుతూ విధి నిర్వహణలో ఎన్నో సేవలు అందిస్తూ ప్రాణ త్యాగాలు చేసిన పోలీసు అమర వీరులను స్మరించుకుంటూ పోలీసు అమరవీరుల దినం జరుపుకుంటున్నాము. దేశ అంతర్గత భద్రతలో పోలీసులు పాత్ర కీలకమైనది. బాధ్యతాయుతమైనది. శాంతి భద్రతల పరిరక్షణ, సమాజ ప్రశాంతత కోసం 24x7 శ్రమిస్తున్నారు. న్యాయశాఖ, ఇతర ప్రభుత్వ యంత్రాంగంతో కలిసి పోలీసులు పని చేస్తున్నారు. నేరాల నియంత్రణ, ముద్దాయిలకు శిక్షలు పడేలా కృషి చేస్తున్నారు. విధి నిర్వహణలో అసువులు బాసిన కుటుంబాలకు కారుణ్య నియమాకాలు అందజేసిన జిల్లా కలెక్టర్, ఎస్పీల కృషి అభినందనీయం... ప్రజలకు, సమాజానికి సేవ చేయడానికి యూనిఫాం సర్వీస్ ఎంతగానో ఉపయోగపడుతోంది. కానిస్టేబుల్ నుండీ ఐ.పి.ఎస్ అధికారుల వరకు ఉద్యోగంలో చేరే ముందు అందరూ ఒకే తరహా ప్రతిజ్ఞ చేస్తారు. ఆ ప్రతిజ్ఞ సారాంశానికి అనుగుణంగా విధుల్లో నిరంతరం ప్రజలు, సమాజం కోసం పని చేద్దామని డి.ఐ.జి పిలుపునిచ్చారు. అనంతరం జిల్లా ఎస్పీ పి.జగదీష్ మాట్లాడుతూ 1959 సంవత్సరం అక్టోబర్ నెల 21 వ తేదీన లడక్ ప్రాంతంలో మన దేశ మిలటరీ బలగాలకు చైనా దళాలకు భీకర యుద్ధం జరిగింది. ఆ సందర్భంగా మన వీర జవానులు 10 మంది మరణించారు. అప్పటి నుండి అమరులైన వారి జ్ఞాపకార్థం పోలీసు అమరవీరుల వారోత్సవాలు మరియు పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోన్న విషయం మీకు వివరించడం నా బాధ్యతగా భావిస్తున్నాను. జిల్లాలో కూడా పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలను ఘనంగా జరుపుకుంటున్నాము. ఈ వారోత్సవాలను ఈ ఏడాది అక్టోబర్ 21 ప్రారంభించి అక్టోబర్ 31 వరకు జరుపుకుంటాము. భావిభావి భారత పౌరులైన విద్యార్థినీ విద్యార్థులకు, ప్రజలకు పోలీసు విధుల పట్ల అవగాహన కల్పించడం, విధి నిర్వహణలో పోలీసు వినియోగించే ఆయుధాలు, ఇతర సామగ్రి గురించి వారికి వివరించి ఆసక్తి పెంపొందిపచేస్తున్నాం. ఎన్నో ప్రజా సేవా కార్యక్రమాలను జిల్లా అంతటా చేపట్టడం జరుగుతుంది. దీంతో పాటు రక్తదానం, తదితర సామాజిక కార్యక్రమాలను చేపడుతున్నాము.విధి నిర్వహణలో అశువులు బాసిన పోలీసు కుటుంబాలతో సమావేశం ఏర్పాటు చేసి వారి ఆర్థిక, మానసిక పరిస్థితులను తెలుసుకుని పోలీసుశాఖ పరంగా ఏమైనా సమస్యలు ఉంటే వాటిని పరిష్కారం చేయనున్నాము. సాంకేతిక పరిజ్ఞానం జోడించి సీసీ కెమెరాల ఏర్పాటు, లాక్డ్ హౌస్ మానిటరింగ్ సిస్టమ్, సైబర్ సురక్ష డయల్ 100 , సైబర్ సెల్ , తదితరాలతో ప్రజలకు సేవలందిస్తున్నాము. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా పోలీసుశాఖలోని కారుణ్య నియమకాలు దాదాపుగా పూర్తి చేశాం. సమాజం కోసం అహర్నిశలు శ్రమించి ప్రాణాలు సైతం లెక్కచేయకుండా విధులు చేస్తున్న పోలీసు కుటుంబాల శ్రేయస్సు ముఖ్యం. ప్రజలకు మెరుగైన సేవలు అందించడంలో పోలీసు, రెవెన్యూ శాఖలు కీలకం. ఈ రెండు శాఖలు కలసి పని చేస్తే శాంతిభద్రతల పరిరక్షణ, ప్రజల శ్రేయస్సు అభివృద్ధి సులభమవుతుంది. శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా పోలీసులు ప్రాణదానం చేస్తారు. అలాంటి పోలీసు కుటుంబాలకు ప్రభుత్వరం తరుపున ఎల్లవేళలా అండగా ఉంటాం. కారుణ్య నియమకాలు, ఇతర బెన్ఫిట్స్ ఇలా ఏదైనా పరిష్కారానికి కృషి చేస్తాం అన్నారు. అనంతపురం రేంజ్ డి.ఐ.జి, జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ మరియు ప్రముఖులు, పోలీసు అధికారులు, విధి నార్వహణలో అసువులు బాసిన పోలీసు కుటుంబాలు పోలీసు అమరవీరుల స్థూపం వద్ద అమర పోలీసులను స్మరించుకుంటూ పుష్పగుచ్ఛం ఉంచి శ్రద్ధాంజలి ఘటించారు. ఈకార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహర్, తాడిపత్రి ఏఎస్పీ రోహిత్ కుమార్, ఏ.ఆర్ అదనపు ఎస్పీ ఇలియాస్ బాషా, డీఎస్పీలు వి.శ్రీనివాసరావు, టి.వెంకటేశులు, రవిబాబు,శ్రీనివాస్, ఎస్ మహబూబ్ బాషా, నీలకంఠేశ్వరరెడ్డి (ఏ.ఆర్), జడ్పీ ఛైర్మన్ బోయ గిరిజమ్మ, సి.ఐ లు ధరణీకిశోర్, క్రాంతికుమార్, దేవానంద్, వెంకటేశ్వర్లు, శ్రీకాంత్, శాంతిలాల్, వెంకటేష్ నాయక్, జయపాల్ రెడ్డి, వలీబాషా, వెంకటేశ్వర్లు, పుల్లయ్య, సాయి ప్రసాద్ , శ్రీనివాసులు, ఖాదర్ భీ, ఆర్ఐలు పవన్ కుమార్, మధు, రాముడు, డిపిఓ ఏ.ఒ రవిరాంనాయక్, బి.సూపరింటెండెంట్ ప్రసాద్, ఎస్పీ సి.సి ఆంజనేయ ప్రసాద్, జిల్లా పోలీసు అధికారుల సంఘం అడహక్ కమిటీ సభ్యులు సాకే త్రిలోకనాథ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆర్ ఎస్ ఐ జాఫర్ , జిల్లా కమిటీ సభ్యులు సుధాకర్ రెడ్డి, గాండ్ల హరినాథ్, లక్ష్మీనారాయణ, పలువురు ఎస్సైలు, ఆర్ ఎస్ ఐ లు, రిటైర్డ్ పోలీసు అధికారుల సంఘం నాయకులు, మరియు అమర పోలీసు కుటుంబాలు పాల్గొన్నారు.

అమరవీరుల ఆశయాలు కొనసాగించాలి : జిల్లా కలెక్టర్ ఎ.శ్యాంప్రసాద్

పోలీసుల త్యాగాలను స్మరిస్తూ విధుల్లో పునరంకితమవుదాం : జిల్లా ఎస్పీ ఎస్.సతీష్ కుమార్

ప్రసంగిస్తున్న జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్, జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ లు, అమరవీరుల స్తూపం వద్ద నివాళులర్పిస్తున్న మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి తదితరులు, అమరవీరుల కుటుంబ సభ్యులతో జిల్లా ఎస్పీ సతీష్ కుమార్

శ్రీ సత్యసాయి జిల్లా, అక్టోబర్ 21, ప్రభాతవార్త ప్రతినిధి:

దేశం సమాజం కోసం పోలీసుల త్యాగాలు మరువలేనివని, ప్రజాస్వామ్య వ్యవస్థలో పోలీస్ వ్యవస్థ ఎంతో కీలకమైందని, వివిధ సంఘటనల్లో అమరులైన త్యాగధనులైన పోలీసుల ఆశయాలను ప్రతి ఒక్క పోలీస్ మరిస్తూ విధుల్లో పునరాంకితం అవ్వాలని శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ ఎ.శ్యాంప్రసాద్, జిల్లా ఎస్పీ ఎస్. సతీష్ కుమార్ లు పిలుపునిచ్చారు. మంగళవారం జిల్లా పోలీసు కార్యాలయం ఆవరణలోని పోలీసు అమరవీరుల స్థూపం వద్ద పోలీసు అమరవీరుల స్మృతి పరేడ్ నిర్వహించారు. ముందుగా సాయుధ బలగాల నుండీ కలెక్టర్, ఎస్పీలు గౌరవ వందనం స్వీకరించి అనంతరం ప్రసంగించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ మాట్లాడుతూ, సమాజ అభివృద్ధిలో శాంతిభద్రతలు పరిరక్షించడంలో పోలీసుల పాత్ర కీలకమన్నారు. ప్రాణాలు సైతం లెక్కచేయకుండా విధులలో విరోచితంగా పోరాడి అసువులు బాసిన పోలీసుల త్యాగాలు మరువలేనివని, వారికి తన ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నానన్నారు. ప్రతి ఒక్కరూ ఉద్యోగాలు చేస్తుంటాము కానీ, సెలవు లేకుండా 24 గంటలు పని చేసే వృత్తి ఏదైనా ఉందంటే ఒక్క పోలీసు డిపార్ట్మెంట్ అని తెలిపారు. విధి నిర్వహణలో ప్రాణాలు పోతాయి అని తెలిసినా కూడా మొక్కబోని ధైర్యంతో పనిచేస్తుంటారని వారి సేవలను ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలన్నారు. పరాయి దేశం నుంచి శత్రు దుర్విద్యాలు వల్ల యుద్ధం వస్తే సైనికులు ఏ విధంగా పోరాడుతారో అంతర్గత భద్రత కోసం పోలీసులు కూడా అదే విధంగా విధులు నిర్వర్తిస్తారని కొనియాడారు. నక్సలిజం, మాఫియా వంటి వాటిని నిర్మూలించడంలో కీలక పాత్ర పోలీసులదే అన్నారు. ప్రతి ఒక్కరికి పండగ అంటే సెలవు ఉంటుంది కానీ పోలీసులకు మాత్రం ఉండదని, విధి నిర్వహణలో ప్రజల అభ్యున్నతి కోసం పోరాడుతూ ఉంటారన్నారు. క్రమశిక్షణకు మారుపేరు పోలీస్ అన్నారు. పోలీస్ అంటే ఒక రక్షణ, ఒక భద్రత, ఒక సేవ చేసే గుణమన్నారు. ప్రతి ఒక్కరూ తమ విధులను నిజాయితీగా నిర్వర్తిస్తూ, ప్రజలతో న్యాయంగా స్నేహపూర్వకంగా వ్యవహరిద్దాం, దేశభద్రతకు ఎల్లప్పుడూ కట్టుబడి ఉందామని ఒక సంకల్పాన్ని ప్రతి ఒక్కరూ తీసుకుందామని కలెక్టర్ శ్యాంప్రసాద్ పిలుపునిచ్చారు. జిల్లా ఎస్పీ ఎస్. సతీష్ కుమార్ మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం అక్టోబర్ 21వ తేదీన పోలీసుల అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని నిర్వహించుకోవడం ఆనవాయితీగా వస్తుందన్నారు. దీనిని ఎందుకు చేసుకుంటున్నామంటే.. 1959 సంవత్సరం అక్టోబర్ 21 న లడక్ ప్రాంతంలో మన దేశ మిలటరీ బలగాలకు చైనా దళాలకు భీకర యుద్ధం జరిగింది. ఇందులో డిఎస్పి ర్యాంక్ ధరమ్ సింగ్ తో పాటు పది మంది సిఆర్పిఎఫ్ బలగాలు చైనా వారితో పోరాడుతూ వీరమరణం పొందారున్నారు. అప్పటి నుండీ ప్రతీ ఏటా సంస్మరణ దినం జరుపుకుంటున్నాం. అప్పటి నుంచి దేశంలో అంతర్గత భద్రతకు విఘాతం కల్పిస్తు మావోయిస్టులు, టెర్రరిస్టులు, నక్సనిజాన్ని రూపుమాపడంలో పోరాడి వీరమరణం పొందిన ప్రతి ఒక్కరి అక్టోబర్ 21వ తేదీన గుర్తిస్తూ సంస్మరణ దినోత్సవం గా జరుపుకుంటున్నా మన్నారు. వీరి త్యాగాలు మరువలేనివని, వారి కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నట్టు ఎస్పీ పేర్కొన్నారు. అమరులైన ప్రతి కుటుంబం తమలో ఒక భాగమని, వారికి రావలసిన ప్రతిధీ అందేలా చూస్తామన్నారు. ఈ సంస్మరణ దినోత్సవంలో ఇదే ముఖ్య ఉద్దేశమన్నారు. ఈక్రమంలో ప్రాణాలొదిన ప్రతీ అమర పోలీసులకు నివాళులు అర్పిస్తున్నామన్నారు. ప్రజా సంరక్షణ ధ్యేయంగా ముందుకెళ్తున్నామని ముఖ్యంగా మహిళలు, చిన్నారులపై ప్రత్యేక దృష్టి పెట్టి వారిపై నేర నివారణకు కృషి చేస్తున్నామన్నారు. పోలీస్ అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా జిల్లాలో వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని అమరవీరులను పేరుపేరునా స్మరించుకోవడంతో పాటు వారి సేవలను గుర్తించి ప్రజల్లోకి తీసుకెళ్తామన్నారు. శిబిరాలు పోలీసుల త్యాగాలు తెలియజేసే సాంస్కృతిక కార్యక్రమాలు, చిత్రాల ప్రదర్శనలు తదితర కార్యక్రమాల్లో ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. అనంతరం అమర పోలీసులను స్మరించుకుంటూ రెండు నిమిషాలు మౌనం పాటించారు. కారుణ్య నియామకం పత్రాలు , చెక్కు అందజేసిన కలెక్టర్ , ఎస్పీ పోలీస్ శాఖలో విధులు నిర్వహిస్తూ అనారోగ్య లతో మృతి చెందిన పోలీస్ కుటుంబ సభ్యులకు కారుణ్య నియామక కింద హోంగార్డులుగా నియమిస్తూ వారి కుటుంబ సభ్యులకు జిల్లా కలెక్టర్ ,ఎస్పీ లు నియామక పత్రాలను అందజేశారు. కిరణ్ కుమార్ (ఏ ఆర్ పి సి 1828) భార్య అంజలి కుమారి, నాగభూషణం(హెచ్ సి335) కుమార్తె వైష్ణవి, హరికుమార్(ఏ ఆర్ పి సి 2659) భార్య పద్మజ లను కారుణ్య నియామకాలు చేశారు. అలాగే ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందిన సిఐ ,పావని కుమార్ కుటుంబానికి రూ,10,000 ల చెక్కును అందజేశారు. ప్రత్యేక చొరవ తీసుకుని కారుణ్య నియామకం పత్రాలు అందజేసిన జిల్లా ఎస్పీ కి రాష్ట్ర పోలీసు అధికారుల సంఘం సభ్యులు సూర్యకుమార్, పోలీస్ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. పోలీసు అమర వీరుల కుటుంబాలలో ఏవైనా సమస్యలున్నా, తమ దృష్టికి తీసుకురావాలని , ఎస్పీ తెలియజేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ ,ఎస్పీ, ఎమ్మెల్యే, మాజీ మంత్రి అధికారులు పోలీసు అమరవీరుల స్థూపం వద్ద అమర పోలీసులను స్మరించుకుంటూ పుష్పగుచ్ఛం ఉంచి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్, ఎస్పీ లతో పాటు, ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,,మాజీ మంత్రి పల్లె రఘునాథ రెడ్డి, ఆర్డీవో సువర్ణ, ఏవో సుజాత, ఏ ఆర్ డి ఎస్ పి శ్రీనివాసులు, డీఎస్పీలు విజయకుమార్, నరసింగప్ప, హేమంత్ కుమార్, ఆదినారాయణ, ఎస్బి సిఐ వెంకటేశ్వర్లు, ఆర్ ఐలు వలి, మహేష్, రవికుమార్,రాష్ట్ర పోలీసు అధికారుల సంఘం సభ్యులు సూర్యకుమార్ , సిఐలు సురేష్, శ్రీనివాసులు, శివాంజనేయులు, ఆర్ఎస్ఐలు వీరన్న ,వెంకటేశ్వర్లు ,ప్రదీప్ సింగ్, ప్రసాద్, పోలీస్ కుటుంబాలు పాల్గొన్నారు.

ఏఎస్పీపై నిప్పులు చెరిగిన జేసీ

చదువుకున్నా ఏఎస్పీకి బుద్ధిలేదుః జేసీపీఆర్

పోలీసు అమరవీరుల సంస్మరణ దినంలో మాట్లాడుతున్న జేసీ

తాడిపత్రి, అక్టోబరు 21, ప్రభాతవార్తః

కొద్ది రోజులుగా జేసీ ప్రభాకర్‌రెడ్డి, ఏఎస్పీల మధ్య ఉన్న విబేధాలు పోలీసు అమరవీరుల సంస్మరణ దినం సందర్భంగా మంగళవారం మరింత బహిర్గతమయ్యాయి. పోలీసు అమరవీరుల సంస్మరణ దినాన్ని పురస్కరించుకొని ఏర్పాటు చేసన సభలో మాజీ ఎమ్మెల్యే, మున్సిపల్ ఛైర్మన్ జేసీ ప్రభాకర్‌రెడ్డి పాల్గొని ప్రసంగించారు. పోలీసు, సైనికుల సేవలను కొనియాడిన జేసీ ప్రభాకర్‌రెడ్డి ఉన్న ఫలంగా తాడిపత్రి ఏఎస్పీ రోహిత్ కుమార్ చౌదరిపై విరుచుకు పడ్డారు. సోమవారం ఏఎస్పీ రోహిత్‌కుమార్ చౌదరి విలేకరుల సమావేశంలో నేర నియంత్రణపై మాట్లాడిన తీరును ఖండిస్తూ జేసీ ప్రభాకర్‌రెడ్డి మండిపడ్డారు. తాడిపత్రిలో తానొచ్చాక నేరశాతం తగ్గిందని ఏఎస్పీ చెబుతున్నాడని, ఆయనొచ్చాక కాదు తెదేపా వచ్చాక నేరశాతం తగ్గిందని జేసీ తెలిపారు. ఏఎస్పీ చదువుకున్నాడే గాని బుద్ధిలేదని, గొడవ జరిగితే ఇంట్లో దాక్కుంటాడని, ఇలాంటి చెత్త ఏఎస్పీని ఎక్కడా చూడలేదని, ఆయనో పనికిమాలినవాడంటూ జేసీ ఘాటుగా వ్యాఖ్యానించారు. నీకు ఏఎస్పీ హోదా ఎలా ఇచ్చారో మాకు తెలియదని, నా 73 ఏళ్ల వయసులో

మిగతా 4లో...

పోలీసుల జోలికి వస్తే కాళ్లు విరగ్గొడతాం

..-ఏఎస్పీ రోహిత్ కుమార్ చౌదరి

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఏఎస్పీ

తాడిపత్రి, అక్టోబరు 21, ప్రభాతవార్తః

విధుల్లో ఉన్న పోలీసుల జోలికి వచ్చినా వారిని తాకినా అలాంటి వారి కాళ్లు విరగ్గొడతామని ఏఎస్పీ రోహిత్ కుమార్ చౌదరి ఘాటుగా స్పందించారు. స్థానిక డీఎస్పీ కార్యాలయంలో సోమవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన పలు విషయాలను వెల్లడించారు. గత 9 నెలల్లో తాడిపత్రి పోలీసులు చూపిన సామర్థ్యాన్ని ప్రజల ముందు ఉంచాలని ఈ సమావేశాన్ని ఏర్పాటు చేశామని ఆయన తెలిపారు. తాడిపత్రిలో ఇటీవల రౌడీషీటర్లకు కౌన్సిలింగ్ ఇచ్చామని, ఇక్కడ ఎవరైనా రౌడీయిజం చేయాలనుకుంటే ఉపేక్షించేది లేదని, అశాంతి, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్న వారు తమ తీరును మార్చుకోవాలని ఆయన పత్రికా ముఖంగా హెచ్చరించారు. మా పరిధి బయటి నుంచి తాడిపత్రి పరిధిలోకి వచ్చి నేరాలకు పాల్పడతుంటే ఉపేక్షించేది లేదని, ఈ ఏడాది చాలా వరకు నేరశాతం తగ్గించగలిగామని ఆయన అన్నారు. తీవ్రమైన కేసుల విషయంలో 20 శాతం తగ్గించగలిగామని, గతేడాది 486 తీవ్రమైన నేరాల కేసులు నమోదైతే ఈ 9 నెలల్లో 402 తీవ్రమైన నేరాల కేసులు నమోదయ్యాయని ఆయన

మిగతా 4లో...

13 గ్రామీణ రహదారులకు రూ.6.10కోట్లు మంజూరు

- గ్రామీణాభివృద్ధి పట్ల ఎన్డీఏ ప్రభుత్వ నిబద్ధతకు నిదర్శనం మంత్రి సత్యకుమార్ యాదవ్

ధర్మవరంటౌన్, అక్టోబరు 21 ప్రభాతవార్త

గ్రామీణాభివృద్ధిపట్ల ఎన్డీఏ ప్రభుత్వ నిబద్ధతకు నిదర్శనమని రాష్ట్ర వైద్యఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ మేరకు మంత్రిసత్యకుమార్ యాదవ్ డిప్యూటి సీఎం పవన్ కళ్యాణ్ ను మంగళవారం కలిశారు. ధర్మవరం నియోజకవర్గం లో 13 గ్రామీణ రహదారులకు రూ.6.10 కోట్లు మంజూరు చేయడం జరిగిందన్నారు. నియోజకవర్గ ప్రజల సమస్యలను గుర్తించి, వాటిని పరిష్కరించేందుకు నిరంతరం కృషిచేస్తున్నారన్నారు. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద వంద శాతం నిదులతో ఈ పనులు చేపట్టడం జరుగుతోందన్నారు. పంచాయతీరాజ్ శాఖ, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సహకారంతో నిదులను మంజూరు చేయించడం జరిగిందన్నారు. ఇప్పటికే నియోజకవర్గంలో గ్రామీణ రహదారులు, విద్యుత్, తాగునీరు. ఆరోగ్యసేవలు వంటి రంగాల్లో అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతున్నాయన్నారు. ధర్మవరం మండలంలో పోతులనాగేపల్లి,కనంపల్లి, కత్తెకొట్టాల గ్రామాల్లో రూ.3.50కోట్లతో బీటీ రోడ్ల నిర్మాణం చేపట్టడం అదేవిదంగా చింతలపల్లి. వసంతపురం గ్రామాలలో జరిగిందన్నారు. రూ.2.60కోట్లతో రోడ్ల నిర్మాణం చేపడుతున్నామన్నారు.

పవన్‌కళ్యాణ్‌ను కలిసిన మంత్రి సత్యకుమార్ యాదవ్

అటవీశాఖ అధికారుల చేతివాటం...

చింతచెట్లను నరికి వేస్తున్న దృశ్యం (ఫైల్‌ఫోటో)

- మాయమవుతున్న చింత తోపులు
- భూ అభివృద్ధి పేరుతో ఫలానిచ్చే చింతచెట్లు నరికివేత
- చెట్లు నరికేందుకు అధికమవుతున్న రాజకీయ ఒత్తిళ్లు...!

లేపాక్షి, అక్టోబర్ 21 ప్రభాతవార్త

లేపాక్షి మండలంలో అటవీశాఖ అధికారుల చేతివాటంతో పచ్చని ఫలాన్ని ఇచ్చే చింతచెట్లు నేలకొరుగుతున్నాయి. భూ అభివృద్ధి పేరుతో రియల్ ఎస్టేట్ వ్యాపారులు భూములను కొనుగోలు చేసి ఫలాన్ని ఇచ్చే చింతచెట్లను అడ్డంగా నరికి వేస్తున్నారు. ఇప్పటికే లేపాక్షి, కంచిసముద్రం, తదితర గ్రామాల్లో చింతచెట్లు మాయమైపోయాయి. ప్రస్తుతం విభూతిపల్లిలో రహదారి అభివృద్ధి పేరుతో మరో చింత తోపు మాయం కానుంది. ఇందులో కూడా రియల్టర్ల హస్తముంది. ఈ చింతచెట్ల నరికివేత విషయంపై జిల్లా ఫారెస్ట్ అధికారిని ప్రశ్నించగా ఒక చెట్టు కొడితే మరో 20 చెట్లు నాటుతారని అందుకోసమే చెట్ల నరికివేతకు అనుమతులు ఇస్తున్నామని పేర్కొన్నారు. ఇప్పటికే నరికి వేసిన చింత తోపుల్లో ఏన్ని చెట్లు నాటారని ప్రశ్నించగా అందుకు సమాధానం ఇవ్వకుండా దాటవేశారు. చింతచెట్లు దాదాపు 100 సంవత్సరాల కాలం పాటు పచ్చదనంతో పాటు చింత ఫలాన్ని కూడా ఇస్తాయని పలువురు పేర్కొంటున్నారు. అటవీశాఖ అధికారులు చేతి వాటంతోనే పచ్చని చెట్లు మాయమవుతున్నట్టు పలు విమర్శలు వినిపిస్తున్నాయి. అయితే ఉన్నత స్థాయిలో ఉన్న రాజకీయ నాయకుల ఒత్తిళ్లకు భయపడి అనుమతులు మంజూరు చేస్తున్నట్టు అటవీశాఖ అధికారులు పేర్కొంటున్నారు. అటవీశాఖ రూల్స్ మేరకు ఒక చెట్టు కొడితే 20 మొక్కలు నాటాలని చట్టం చెబుతోంది. ఒకవేళ మొక్కలు నాటకపోతే ఆ మొక్కలు నాటేందుకు అయ్యే ఖర్చును చలానా రూపంగా అటవీశాఖకు డబ్బులు చెల్లించాల్సి ఉంది. అయితే ఇంతవరకు చింత తోపును నరికిన రియల్టర్లు మొక్కలు నాటకపోగా అందుకు నష్టపరిహారం కూడా ఆ శాఖకు చెల్లించినట్టు దాఖలాలు లేవు. అటవీశాఖ అధికారులు ఈ విధంగా ఎంతమందిపై చర్యలు తీసుకున్నారో పత్రికాముఖంగా తెలపాలని పలువురు పేర్కొంటున్నారు. ఇది ఇలా ఉండగా చెట్లను కొట్టుకునేందుకు తహశీల్దార్ అనుమతులు ఇచ్చిన అనంతరం అటవీ శాఖ అధికారులు మంజూరు చేయడం జరుగుతుందని అటవీశాఖ అధికారులు పేర్కొన్నారు.

పప్పు శనగ సాగుకు నవంబర్ మొదటి వారం అనుకూలం

- రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు - జిల్లా వ్యవసాయ అధికారిణి ఉమా మహేశ్వరమ్మ

అనంతపురం, అక్టోబర్ 21 ప్రభాతవార్త బ్యూరో

జిల్లాలో పప్పు శనగ సాగు చేయుటకు నవంబర్ మొదటి వారం వరకు అనుకూలంగా ఉంటుందని రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేద జిల్లా వ్యవసాయ అధికారిణి ఉమా మహేశ్వరమ్మ పేర్కొన్నారు. ఈ నెల 19న ప్రభాతవార్త పత్రికలో ప్రచురితమైన అదునుదాటి పోతున్నా పప్పుశనగ పంపిణీ చేయరా అనే ప్రతి కూలమైన వార్తకు జిల్లా వ్యవసాయ అధికారిణి స్పందించి వివరణ ఇచ్చారు. ఉరవకొండ మండలంలో మండల సర్వ సభ్య సమావేశంలో వైఎస్ఆర్ పార్టీ ప్రజా ప్రతినిధులు అడిగిన అదును దాటి పోతున్నా పప్పు శనగ పంపిణీ చేయరా..? మండల వ్యవసాయి అధికారితో విచారించగా ఉరవకొండ మండలంలో రబీ 2025 సీజన్‌కుగాను పప్పు శనగ సాధారణ సాగు విస్తీర్ణం 9350 హెక్టార్లకుగాను రైతుల దగ్గర అందుబాటులో ఉన్న విత్తనంతో దాదాపు 4వేల హెక్టార్లు విత్తుకోవడం జరిగిందని తెలియజేశారు. అలాగే ఈ సంవత్సరం రబి సీజన్‌లో రాష్ట్ర ప్రభుత్వం జిల్లాకు పప్పుశనగ పూర్తి ధర రూ.7,800 25శాతం, రైతు వాటా 5,850 క్వింటాలకి నిర్ణయించినట్లు తెలిపారు. గత సంవత్సరం రబి సీజన్ పప్పు శనగ రాయితీ బకాయిలు ప్రభుత్వం చెల్లించాల్సిన అంశం రాష్ట్రస్థాయి అధికారుల పరిధిలో ఉంటుందని, కనుక ఈ సమస్య రాష్ట్ర స్థాయిలోనే పరిష్కారం చేస్తారని తెలియజేశారు. వార్తకు వివరణగా ఉరవకొండ మండలంలోని ప్రతి ఎరువు దుకాణాదారునికి యూరియాను, ఇతర ఎరువులను ఎమ్మార్పి ధరల కంటే ఎక్కువ అమ్మినా లేదా యూరియాతో కలిపి అనవసరెరువులు అమ్మినట్లు మా దృష్టికి వచ్చినట్లైతే యాక్ట్ ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. కావున ఎవరైనా రైతులు యూరియా లేదా ఇతర ఎరువులు కొనుగోలు చేసేటప్పుడు తప్పనిసరిగా కొనుగోలు రశీదు పొందవలసినదిగా, రైతులకుఉ సరిపడు యూరియా అందుబాటులో ఉందని రైతులు ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆమె వివరించారు.

అమరవీరుల త్యాగాలు మరువలేనివి

హిందూపురం అక్టోబర్ 21 ప్రభాతవార్త

అమరవీరులకు నివాళులర్పిస్తున్న పోలీసులు.

విధి నిర్వహణలో పోలీసు అమరవీరుల త్యాగాలు మరువలేనివని హిందూపురం డి.ఎస్.పి మహేష్ అన్నారు. మంగళవారం పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా హిందూపురం పట్టణంలోని రైల్వే స్టేషన్ ఎదురుగా ఉన్న అమరవీరుల స్తూపం వద్ద హిందూపురం పోలీసులు నివాళులర్పించారు. అనంతరం చిన్నారులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్పి మహేష్ మాట్లాడుతూ దేశంకోసం దేశ సరిహద్దులు జవాన్లు, దేశంలో ప్రజల రక్షణ కోసం పోలీసులు నిరంతరం కృషి చేస్తూ ఉంటారని అన్నారు. ప్రజల రక్షణ ప్రాముఖ్యతగా పోలీసులు విధులు నిర్వహిస్తారని అన్నారు. ప్రజలు ఎలాంటి ఇబ్బందులుఉన్న నేరుగా పోలీస్‌లను సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో హిందూపురం రెండవ పట్టణ సిఐ కరీం, హిందూపురం అప్ గ్రేడ్ సిఐ ఆంజనేయులు, రూరల్ సీఐ జనార్ధన్, ఒకటో పట్టణ సీఐ రాజగోపాల్ నాయుడు, ఎస్ఐలు సిబ్బంది పాల్గొన్నారు.

కర్ణాటక వాసి హత్య కేసు చేదింపు

హిందూపురం టౌన్ అక్టోబర్ 21 ప్రభాతవార్త

వివరాలు వెల్లడిస్తున్న పోలీసులు

హిందూపురం మండలం సంతేబిదనూరు పంచాయతీ తుంగేపల్లి సమీపంలో ఈనెల 13వ తేదీన కర్ణాటక రాష్ట్రం గౌరీబిదనూరుకు చెందిన పవన్ కుమార్ హత్యకు గురయ్యాడు. ఘటనపై అప్గ్రేడ్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. దీనిపై మంగళవారం హిందూపురం అప్గ్రేడ్ పోలీస్ స్టేషన్లో హిందూపురం డి.ఎస్.పి మహేష్, సిఐలు ఆంజనేయులు, కరీం, జనార్ధన్, రాజగోపాల్ నాయుడులు విలేకరుల సమావేశం ఏర్పాటుచేశారు. ఈ కేసులో హిందూపురం మండలం హనుమేపల్లి గ్రామానికి చెందిన ఆంజనేయులు, ఆకర్స్ తోపాటు మరో ఇద్దరు మైనర్ బాలురను అరెస్టు చేసినట్లు తెలిపారు. ఈసందర్భంగా డిఎస్పిమహేష్ మాట్లాడుతూ కర్ణాటకరాష్ట్రం గౌరీబిదనూరుకు చెందిన పవన్‌కుమార్ తుంగేపల్లివద్ద కల్లుతాగి ఉన్నాడు. ఇది గమనించిన ఇద్దరు మైనర్ బాలురు పవన్ కుమార్ దగ్గర డబ్బులు చాలా ఉంటాయని ఆశపడి పవన్ కుమార్‌ను కల్లు తాగుదామని దూరంగా తీసుకెళ్లి అతని వద్ద ఉన్న 2500 నగదు, వెండి చైను దొంగలించేందుకు ప్రయత్నించగా పవన్ కుమార్ తిరగబడడంతో ఇద్దరు మైనర్ బాలురు తమ వెంట తెచ్చుకున్న ఐరన్ రాడుతో పవన్ తలపై గట్టిగా కొట్టి అక్కడే ఉన్న బీరు బాటిల్ తో కడుపులో మెడపై పొడవడంతో పవన్ కుమార్ మృతి చెందాడు. అనంతరం పవన్ కుమార్ వద్ద ఉన్న నగదు, వెండి చైను, ద్విచక్ర వాహనం తీసుకొని వెళ్లారు. మృతి చెందిన పవన్ కుమార్‌ను ఎవరు గుర్తించకుండా ఉండాలని తమ స్నేహితులైన ఆంజనేయులు, ఆకర్షలను తోడుగాతీసుకుని వీరు ఇచ్చిన సలహా మేరకు పెట్రోల్‌పోసి నిప్పంటించారు అని డీఎస్పీమహేష్ తెలిపారు.

అనుమానంతో ఆలిని కడతేర్చాడు

డి.హిరెహాళ్ అక్టోబరు 21 ప్రభాతవార్త

భర్త చేతిలో హత్యకు గురైన నాగవేణి(35)

ఘటనా స్థలాన్ని పరిశీలిస్తున్న సీఐ వెంకటరమణ, ఎస్సై గురుప్రసాద్ రెడ్డి

కడదాకా తోడుంటానని తాళికట్టి ఏడడుగులు నడిచినవాడే మద్యం కు బానిసై ఆలిని అనుమానించి యముడై గొడ్డలితో నరికి కడతేర్చాడు. ఈ ఘటన అనంతపురం జిల్లా డి.హీరేహాళ్ మండలం మురడిలో సోమవారం వేకువ జామున చోటుచేసుకుంది. హత్యా సమాచారం అందుకున్న రాయదుర్గం రూరల్ సిఐ వెంకటరమణ మండల ఎస్సై గురుప్రసాద్‌రెడ్డితో కలిసి ఘటనా స్థలానికి చేరుకుని అందించిన వివరాల మేరకు హనుమంత రాయుడు తన భార్య నాగవేణి(35)ని అనుమానంతో గొడ్డలితో నరికి హత్య చేసినట్లు ఆయన తెలిపారు. కొన్ని నెలలగా నిందితుడు మద్యం కు బానిసై, మానసికంగా బాధపడేవాడని, ఈ నేపథ్యంలోనే భార్యాభర్తల మధ్య గొడవలు జరిగేవని క్షణికావేశంతో కోపోద్రిక్తుడైన నిందితుడు నిద్రిస్తున్న తన భార్యపై గొడ్డలితో దాడిచేసి నరికి చంపాడని విచారణలో తేలిందని సీఐ వివరించారు. సమాచారం అందిన వెంటనే ఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించి కుటుంబ సభ్యులను, స్థానికులను విచారించడం జరిగిందని హత్యకు గల కారణాలపై ఆరా తీసినట్లు సిఐ తెలిపారు. దీపావళి పండుగ వేళ ఈ విషాద ఘటన చోటు చేసుకోవడం దయనీయమని బాధితురాలి బంధువులు, గ్రామ ప్రజలు ఆవేదనకు గురికాగా గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి. టి.వీరాపురానికి చెందిన బాధితురాలితో నిందితుడికి12ఏళ్ల క్రితం వివాహం జరిగిందని వీరికి ముగ్గురు పిల్లలు ఉన్నారని సీఐ చెప్పారు. భార్యపై అనుమానంతో పాటు తాగుడుకు బానిసైన నిందితుడు మద్యంకు డబ్బు కోసం భార్యను వేధించేవాడని ఆమె డబ్బు ఇవ్వకపోవడం కూడా హత్యకు దారితీసిందని సీఐ, ఎస్సై లు తెలిపారు.

పురంలో మానవ హక్కుల మండలి చైర్మన్‌తో...గోరంట్ల శ్రావణ్ భేటి

గోరంట్ల, అక్టోబర్ 21 ప్రభాతవార్త

నేషనల్ చైర్మన్‌ను కలిసిన రాయలసీమ కన్వీనర్ శ్రావణ్

జాతీయ మానవ హక్కుల మండలి వ్యవస్థాపకులు మరియు చైర్మన్ సంపత్‌కుమార్‌ను మానవ హక్కుల సంఘం రాయలసీమ కన్వీనర్ శ్రవణ్‌కుమార్ మర్యాదపూర్వకంగా కలిశారు. కర్ణాటక రాష్ట్రం జాతీయ మానవ హక్కుల మండలి ఎన్‌హెచ్‌ఆర్‌సి రాష్ట్ర అధికారిక పరిపాలనా కార్యాలయాన్ని ప్రారంభిచడానికి బెంగుళూరు వచ్చి హిందూపురం మీదుగా వెళుతున్న నేషనల్ చైర్మన్ మరియు ఫౌండర్ డాక్టర్ సంపత్‌కుమార్ మరియు నేషనల్ జనరల్ సెక్రటరీ స్వప్నలను కలిసి ఘనంగా సన్మానించారు. అలాగే కర్ణాటక రాష్ట్రచైర్మన్ వెంకటేష్‌ను హిందూపూర్ రైల్వేస్టేషన్‌లో శాలువాతో సత్కరించి పూలమొక్క అందచేసి ఆహ్వానించారు. ఎన్‌హెచ్‌ఆర్‌సి రాయలసీమ చైర్మన్ బి. శ్రీధర్‌మూర్తి, రాయలసీమ అడిషనల్ జనరల్ సెక్రటరీ చంద్రమౌళి, ఎన్‌హెచ్‌ఆర్‌సి రాయలసీమ కన్వీనర్ శ్రవణ్‌కుమార్, ఎన్‌హెచ్‌ఆర్‌సి సభ్యులు విజయ్‌కుమార్, ప్రవీణ్‌కుమార్‌లు సాదరంగా స్వాగతం పలికారు.

డీఏ జిఓ తక్షణమే సవరించాలి యుటిఎఫ్

బ్రహ్మ సముద్రం అక్టోబర్ 21 ప్రభాతవార్త

ప్రభుత్వం ఈ నెల22న ఆలస్యంగా మంజూరు చేసిన కరువు భత్యం బకాయిలు ఉద్యోగులు రిటైర్ అయ్యాక చెల్లిస్తామని జిఒ జారీ చెయ్యడం సరికాదని ఇది ఉద్యోగులని మోసం చేయడం అవుతుందని మండల అధ్యక్ష ప్రధానకార్యదర్శులు సాయిరాం రామాంజనేయులు ఆవేదనచెందారు. ఒక వేళ ఉద్యోగి మరణిస్తే అందుకునే వారు ఎవరని ఆవేదన చెందారు. ఇలాంటి జీ.వో చరిత్రలో ఎప్పుడుచూడలేదన్నారు. పెన్షనర్‌కి 202728 సంవత్సరంలో చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వం జి.ఓ సంఖ్య 60, 61లను జారీ చేసింది. ఇదిఅన్యాయం అన్నారు. సర్వీసుచేస్తున్న ఉద్యోగులలో పాతపెన్షన్ దారులకు పిఎఫ్‌లో జంప్ చేయాలి. సిపిఎస్ ఉద్యోగులకు 90 నగదుగా, పెన్షనర్స్‌కు ఓకేవిడుదల మంజూరు చేసేలా సదరు జి ఓ ను సవరించాలని యు.టి.ఎఫ్ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సాయిరాం, రామాంజనేయులు, ఓబులేసు , నారాయణస్వామి తదితరులు ఒక ప్రకటనలో తెలిపారు.

ఘనంగా వైద్య గురువు ధన్వంతరి జయంతి

కళ్యాణదుర్గం రూరల్ అక్టోబర్ 21 ప్రభాతవార్త

ధన్వంతరి జయంతి నిర్వహిస్తున్న దృశ్యం

కళ్యాణదుర్గంలో త్యాగరాజు మందిరంలో నాయి బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం వైద్య గురువు ధన్వంతరి జయంతి నిర్వహించారు.ఈ సందర్భంగా నాయి బ్రాహ్మణ సంఘం నాయకులు మాట్లాడుతూ వైద్య సృష్టికర్త ధన్వంతరి జయంతి జరుపుకోవడం చాలా ఆనందంగా ఉందని రాబోయే కాలంలోఇతను చూపిం చిన ఆయుర్వేదిక వైద్యమైతేనేమి నాటు వైద్యమైతేనేమి ఇలా మన కుల వృత్తి ద్వారా ప్రజలకు సేవ చేసే దారిలో నడవాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షులు మల్లికార్జున యోగానంద మోహన్ ప్రకాష్ నాయి బ్రాహ్మణ సంఘం పట్టణ అధ్యక్షుడు రవి సంక్షేమ సంఘం రాయలసీమ కన్వీనర్ ధనుంజయ నాయకులు వెంకటరమణ లక్ష్మీనారాయణ చిన్నంపల్లి వెంకటేశులు చాపల సుబ్బన్న సురేంద్ర తిమ్మప్ప తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ స్థలంపై అధికారుల నిరక్ష్యం -గ్రామస్తులు

రొద్దం, అక్టోబర్ 21 ప్రభాతవార్త

కొలతలు వేసిన పంచాయతీ స్థలాన్ని దున్నేసిన భూమి యజమానులు

చాలా ఏళ్లుగా చిన్నపాటి వర్షం వచ్చిన వర్షపు నీరు ఎటు పోయేదానికి దారి లేక సింగల్ విండో కార్యాలయం ముందు తగ్గు ప్రాంతం కావడంతో వాహనాల రాకపోకలకు విద్యార్థులకు గ్రామస్తులకు పాదాచారులకు తీవ్ర ఇబ్బంది కావడంతో వర్షపునీరు పోయే విధంగా ప్రణాళిక రూపొందించాలని ఉద్దేశంతో కూటమి నాయకులు చొరవ తీసుకొని సింగల్ విండో కార్యాలయం వెనుక భాగం ఉన్న పంచాయతీ స్థలాన్ని వారం రోజుల క్రితం కూటమి నాయకులకు గ్రామస్తులకు అధికారులు తెలియపరచి అందరి సమక్షంలో కొలతలు వేయగా అందులో కొంతమేరకు పంచాయతీ స్థలమని అధికారులు నిర్ధారించడం జరిగింది. ఈ క్రమంలో పంచాయతీ స్థలం భాగాన్ని హద్దులు వేసి రాళ్లు నాటడం జరిగింది పక్కనే ఉన్న భూమి యజమానులు వారి భూమితో పాటు ఆక్రమణకు గురైన పంచాయితీ స్థలాన్ని సైతం ట్రాక్టర్ సహాయంతో దున్ని వేయడం జరిగింది. అధికారులు కొలతలు వేసి హద్దులకు నాటిన రాళ్లను లెక్కచేయకుండా దౌర్జనంగా దున్నేయడంతో గ్రామస్తులు అధికారులపై మండిపడటం జరిగింది. ఈ విషయంపై బీసీ సంక్షేమ శాఖమంత్రి సవిత పార్లమెంట్ సభ్యుడు పార్థసారథి అధికారులు దృష్టి సారించి పంచాయతీ స్థలంలో గదులు నిర్మించి గ్రామపంచాయతీకి ఆదాయం వచ్చే విధంగా రూపకల్పన చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

వైసిపి నాయకుడు జయరాం రెడ్డిని పరామర్శించిన మెట్టు

కనేకల్లు అక్టోబర్ 21 ప్రభాతవార్త



జయరాంరెడ్డి పరామర్శించిన మెట్టు

వైసీపీ నాయకుడు జయరాం రెడ్డి ని పరామర్శించిన రాయదుర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వకర్త మెట్టు గోవిందరెడ్డి బుధవారం కనేకల్ పట్టణము నందు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు క్లాస్1 కాంట్రాక్టర్ కలయకుర్తి జయరాంరెడ్డిని అనారోగ్య కారణంగా బెంగళూరు కార్పొరేట్ ఆసుపత్రినుండి ట్రీట్మెంట్ తీసుకొని ఇంటికి వచ్చిన సందర్భంగా కనేకల్లో వారి నివాసములో రాయదుర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి పరామర్శించిన వారిలో ఎంపీటీసీలో జడ్పీటీసీలో సర్పంచులు కో ఆప్షన్ మెంబర్ కనేకల్ మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు ఇతర విభాగాల అనుబంధ అధ్యక్షులు పాల్గొన్నారు. అలాగే మారంపల్లి మారెన్నకు చెందిన శ్రీనివాస్ ఆర్ రైస్ మిల్ నందు దీపావళి సందర్భంగా మహాలక్ష్మి పూజలో పాల్గొన్నారు.

ఘనంగా ధన్వంతరి జయంతి

కంబదూరు, అక్టోబర్ 21, ప్రభాతవార్త

ధన్వంతరి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయి బ్రాహ్మణులు

మండల కేంద్రంలోని నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో ధన్వంతరి జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. కంబదూరు మల్లేశ్వర స్వామి ఆలయంలో ధన్వంతరి చిత్రపటానికి వారు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ మొదట ఆయుర్వేద వైద్యుడు ధన్వంతరి అని ,వ్యాధుల నివారణకు ధన్వంతరి ఎంతగానో కృషి చేశారని పేర్కొన్నారు. ఆయుర్వేద వైద్య రంగంలో ఆయన చేసిన సేవలు మరువలేనివి తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ సేవా సంఘం నాయకులు పాల్గొన్నారు.

పిజిఆర్ఎస్ పిటిషన్ పై విచారణ

బ్రహ్మసముద్రం అక్టోబర్ 21 ప్రభాతవార్త

విచారణ చేస్తున్న ఏడిఏ ఎల్లప్ప

మండలంలోని కన్నెపల్లి గ్రామానికి చెందిన అగ్రికల్చర్ అసిస్టెంట్ విద్యాసాగర్ కన్నేపల్లి భూడిమేపల్లి ముద్దలాపురం గ్రామాలలో రైతులను విత్తన వేరుశెనగ ట్రాక్టర్ సంబంధించిన పరికరాలు రైతులకు ఇప్పిస్తానని లక్షల్లో రైతులను మోసం చేసిన దానిపై భూడిమేపల్లి గ్రామానికి చెందిన ఆంజనేయులు ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో తనకు న్యాయం చేయాలంటూ రైతు ఆంజనేయులు మంగళవారం ఏడిఏ ఎల్లప్ప ఏవో గోపాల్ విచారణ చేసి తగిన చర్యలు తీసుకొని తగిన చర్యలు తీసుకుంటామని రైతుకు చెప్పారు.

ఎస్‌జిఎఫ్‌యు-17 వాలీబాల్‌లో సత్తా చాటిన

.. బెలుగుప్ప మండలం బాలురు, శెట్టూరు మండలం బాలికలు

సత్తా చాటిన బెలుగుప్ప బాలురు, శెట్టూరు మండల బాలికలు

బెలుగుప్ప, అక్టోబర్ 21 ప్రభాతవార్త

స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అండర్-17 వాలీబాల్ బాల, బాలికల డివిజనల్ లెవెల్ పోటీలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బెలుగుప్పలో మంగళవారం జరిగాయి. ఈ పోటీలకు రాయదుర్గం నియోజకవర్గం నుండి 1)రాయదుర్గం 2)గుమ్మగట్ట 3)కనేకల్ 4)బొమ్మనహాల్ 5) హీరేహాళ్, కళ్యాణదుర్గం నియోజకవర్గం నుండి 6) కళ్యాణదుర్గం 7)కుందుర్పి 8)శేట్టూరు 9)కంబదూరు 10)బ్రహ్మసముద్రం 11)బెలగుప్ప 11 మండలాలు బాల, బాలికల జట్లు పాల్గొన్నాయి. హోరా హోరీగా జరిగిన ఈ పోటీలలో బాలికల విభాగంలో బెలుగుప్ప మండలం మొదటి స్థానం, కుందుర్పి మండలం రెండవ స్థానం, డి హీరేహాల్ మూడవ స్థానం బాలికల విభాగంలో, శెట్టూరు మండలం ప్రథమ స్థానం, రాయదుర్గం మండలం ద్వితీయ స్థానం, గుమ్మగట్ట మండలం తృతీయ స్థానం సాధించాయి. వీరికి ఈ నెల 22వ తేదీన అనంతపురంలో జరిగే జిల్లా స్థాయి పోటీలకు పంపించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వెంకట ప్రసాద్, ముఖ్య అతిథులుగా గుత్తి డిప్యూటీ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ పి.మల్లారెడ్డి, ఎంఈఓ2 హరికృష్ణ, మల్లికార్జున, టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి, పెద్ద తిప్పయ్య టిడిపి నాయకులు, రుద్రన్న పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్, గోపాల్ రెడ్డి పిడి డివిజనల్ కోఆర్డినేటర్, తీ. ఈశ్వర్ రెడ్డి టోర్నమెంట్ అబ్జర్వర్, ప్రభాకర్ పిడి ఏపీ ఎస్ఏపీఈ రాష్ట్ర నాయకులు తదితరులు పాల్గొన్నారు. బెలుగుప్ప జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడాకారులకు క్రీడా దుస్తుల కోసం మల్లికార్జున 7,500 బహూకరించారు. వీరిని మల్లారెడ్డి డిప్యూటీ ఎడ్యుకేషనల్ ఆఫీసర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శాలువాతో సత్కరించారు.

ప్రభుత్వం ఎన్నికల హామీలను అమలు చేయాలి

దీక్షలో పాల్గొన్న సీపీఐ నాయకులు

గుంతకల్లు, అక్టోబర్ 21 ప్రభాతవార్త

కూటమిప్రభుత్వం ఎన్నికల్లోఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని సిపిఐమండలకార్యదర్శి రామురాయల్ అన్నారు. సీపీఐఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం ముందు చేపట్టిన సామూహిక రిలే దీక్షలు మంగళవారం 8వ రోజుకు చేరాయి. దీక్షలకు రూరల్ సమితి సంఘీభావం తెలిపింది. ఈ సందర్భంగా రామురాయల్ మాట్లాడుతూ కసాపురం రోడ్డు, బళ్లారి రోడ్ల వద్ద ఫ్లైఓవర్ బ్రిడ్జిలను పూర్తిచేసి పట్టణ ప్రజలకు ట్రాఫిక్ సమస్య నుండి విముక్తి కలిగించాలన్నారు. గుత్తి, గుంతకల్లు జాతీయ రహదారులకు మరమ్మతులు చేపట్టాలని కోరారు. జీఎస్టీ తగ్గించామని గొప్పలు చెప్పుకుంటున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విభజన హామీలను అమలు చేయకుండా సాకులు చెబుతున్నారన్నారు. మంగళవారం దీక్షలో రూరల్ సహాయ కార్యదర్శి రామాంజనేయులుయాదవ్, కసాపురం, ధోనిముక్కల, ములకలపెంట గ్రామాల నాయకులు సూర్యనారాయణ, నాగరాజు, గురుస్వామి, దండు గోవిందు, చిన్నగోవిందు, సంజీవరాయుడు, తదితరులు కూర్చున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మహేష్, పట్టణ సహాయ కార్యదర్శి ఎస్ఎండి గౌసి, నాయకులు దాసరి శ్రీనివాసులు, దేవేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

గుత్తిలో ముగ్గురు డాక్టర్లకు మెమోలు జారీ

గుత్తి, అక్టోబర్ 21 ప్రభాతవార్త

వైద్యాధికారి ఎల్లప్ప మాట్లాడుతున్న దృశ్యం

స్థానిక ప్రభుత్వ వైద్యశాలలో విధులు నిర్వహిస్తున్న ముగ్గురు డాక్టర్లకు ఆసుపత్రి వైద్యాధికారి డాక్టర్ ఎల్లప్ప మెమోలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రొటేషన్ పద్ధతిన విధులు నిర్వహించా ల్సిన డాక్టర్లు ఈనెల 20న ఎలాంటి సమాచారంలేకుండా,విధులకు గైర్హాజర య్యారని తెలిపారు. ఈ మేరకు సివిల్ అసిస్టెంట్ సర్జన్లు డాక్టర్ పవిత్ర, డాక్టర్ రమ్యశ్రీ, డాక్టర్ రాజేష్‌లకు ఉన్నతాధి కారుల ఆదేశాల మేరకు మెమోలు జారీ చేస్తూ సంజాయిషి కోరుతూ ఉత్తర్వులు జారీ చేశామని తెలిపారు. ప్రజలకు వైద్య సేవలు అందించే వ్యవహారంలో నిర్లక్ష్యాన్ని సహించమని ఆయన స్పష్టం చేశారు.

తహశీల్దార్ సంతకం ఫోర్జరీ కేసు...దర్యాప్తు వేగవంతం

కంబదూరు, అక్టోబర్ 21, ప్రభాతవార్త

గ్రామ కంఠం భూమి రిజిస్ట్రేషన్ కొరకు కొందరు వ్యక్తులు గత కొద్ది నెలల క్రితం కంబదూరు మండలం తహశీల్దార్ సంతకాన్ని ఫోర్జరీ చేసిన ఘటన జిల్లా వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. తహశీల్దార్ ఫిర్యాదు మేరకు జూలై నెలలో కేసు నమోదు చేసిన కంబదూరు పోలీసులు, అనంతరం ఆ కేసును విచారణలో భాగంగా కళ్యాణదుర్గం పట్టణ పోలీస్ స్టేషన్ కు బదిలీ చేశారు. తహశీల్దార్ సంతకం దుర్వినియోగం చేసి నకిలీ పత్రాలు సృష్టించిన ఘటనపై కళ్యాణదుర్గం పట్టణపోలీసులు ముమ్మరంగాదర్యాప్తు చేపడుతున్నారు. కళ్యాణదుర్గంలోని సబ్‌రిజిస్టర్ కార్యాలయంలో కొద్దిరోజులక్రితం పోలీసులు విచారణ చేపట్టినట్లు సమాచారం.ఈ కేసు విషయమై కళ్యాణదుర్గం పట్టణసీఐ హరినాథ్‌ను వివరణ కోరగా తహశీల్దార్ సంతకాన్ని ఫోర్జరీ చేసిన నిందితులను త్వరలోనే అరెస్టుచేస్తామని ఆయనతెలిపారు. అయితే కళ్యాణదుర్గం తహశీల్దార్ సంతకం కూడా ఫోర్జరీ అయిన విషయం తెలిసిందే.

ఎపికి గూగుల్ డేటా సెంటర్ రావడం ఒక వరం

- అది చంద్రబాబు, లోకేష్ వల్లే సాధ్యమైంది
- 1.36లక్షల కోట్ల విదేశీ ప్రత్యక్ష పెట్టుబడి ఆంధ్రప్రదేశ్‌కు రావడం గర్వకారణం

అగళి, అక్టోబర్ 21 ప్రభాతవార్త

అమెరికా తర్వాత ఇంత పెద్ద గూగుల్ డేటా సెంటర్ భారతదేశంలోని అది ఆంధ్రప్రదేశ్‌కు రావడం, అందులోనూ విశాఖపట్నం కేంద్రంగా గూగుల్ డేటాసెంటర్ రావడం గర్వకారణమని, తెలుగుదేశం, జనసేన, బిజెపి నేతలు హర్షం వ్యక్తం చేశారు. అమెరికా, ఇండియా ప్రస్తుతం పన్నుల రూపంలో విబేదాలుఉన్నాయి. అమెరిగా అధ్యక్షులు ట్రంప్ మనదేశవస్తువులకు విపరీతంగా పన్నులు పెంచడంతో ఇబ్బందికర పరిస్థితులు ఏర్పడ్డాయి. ఇలాంటి పరిస్థితుల్లో అమెరికాకు చెందిన గూగుల్ డేటా సెఎంటర్ ప్రపంచంలోనే మొదటిది అమెరికాలోఉండగా, రెండోది విశాఖపట్నంకురావడం, అది ఒప్పందం కుదుర్చుకోవడం, దానికిప్రధానిమోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, మంత్రి నారాలోకేష్ కృషి చాలా మెందుగా ఉందన్నారు. 1.36లక్షల కోట్లపెట్టుబడితో దాదాపు 1.90లక్షలఉద్యోగాలు ఆంధ్రప్రదేశ్‌కు రానున్నాయి. వ్యవసాయం, వైద్యం సాంకేతికంగా ఈ డేటా సెంటర్ రావడం వల్ల ఆంధ్రప్రదేశ్ దూసుకుపోతుంది. హైదరాబాద్‌లో హై టెక్ సిటీని చంద్రబాబు ఎలా ప్రారంభించి అభివృద్ధి చేశారో అది అభివృద్ధి చెందడానికి దాదాపు 10-15ఏళ్లుపట్టింది. గూగుల్ సెంటర్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెంట్ అభివృద్ధి చెందడానికి ఎంతో సమయం పట్టదని, ఇది ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి తలమాణికంగా మారుతుందని నాయకులు హర్షం వ్యక్తం చేశారు. విజనరి ఉన్న చంద్రబాబునాయుడు ముందు చూపుతో దాదాపు సంవత్సర కాలంగా పాటుపడి గూగుల్ డేటా సెంటర్ విశాఖపట్నం రావడానికి విశేషంగా కృషి చేశారని, చంద్రబాబునాయుడుకి, నారాలోకేష్‌కు తెలుగుదేశం, జనసేన, బిజెపి నాయకులు వారి కృషిని అభినందించడంతోపాటు కృతజ్ఞతలు తెలియజేశారు.

పీఏబీఆర్‌లో ఆగిపోయిన విద్యుత్ ఉత్పత్తి..!

-డ్యాంలోని కేవలం 100 క్యూసెక్కులకు పడిపోయిన ఇన్‌ఫ్లో
-5,386 టీఎంసీలకు చేరిన పీఏబీఆర్‌లో నీటిమట్టం

ఉరవకొండ, అక్టోబర్ 21 ప్రభాతవార్త

పీఏబీఆర్ డ్యాంవద్ద డీఈఈ వెంకటరమణ, ఏఈఈ లక్ష్మిదేవి

ఉమ్మడి అనంతపురం జిల్లా ప్రజలకు సాగు, తాగునీటిని అందిస్తున్న డాక్టర్ కె.ఎస్.పెన్నఅహోబిలం బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ (పీఏబీఆర్)లో జల విత్యుత్ ఉత్పత్తి ఆగిపోయింది. డ్యాంలోకి నీటి ఇన్‌ఫ్లో గణనీయంగా తగ్గిపోవడమే ఇందుకు కారణమని తెలుస్తోంది. ఈనెల 6వ తేదీ నుండి డ్యాంలో విద్యుత్ ఉత్పత్తి ప్రారంభంకాగా రోజుకు 3 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి జరిగింది. కాగా ఇటు

విద్యుత్ ఉత్పత్తి కేంద్రంలో జెన్‌కో ఏఈఈ కిరణ్‌తో మాట్లాడుతున్న డీఈఈ వెంకటరమణ

హంద్రీనీవా కాలువ నుండి, అటు హెచ్ఎల్‌సీ నుండి డ్యాంలోని నీటి ఇన్‌ఫ్లో తగ్గిపోగా జల విద్యుత్ ఉత్పత్తికి నీటి కేటాయింపులు సైతం తగ్గించడంతో దాదాపు వారం రోజులుగా విద్యుత్ ఉత్పత్తి ఆగిపోయింది. మంగళవారం నాటికి డ్యాంలో 5,386 టీఎంసీలకు చేరిందని డ్యాం డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వెంకటరమణ, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ లక్ష్మిదేవి తెలిపారు. పీఏబీఆర్ జలాశయం నీటి సామర్థ్యం 11.100 టీఎంసీలు (443.000 మీటర్లు) కాగా ప్రస్తుతం 5.386 టీఎంసీలకు (435.400 మీటర్లు) చేరిందనా న్నారు. డ్యాంలోకి కేవలం 100 క్యూసెక్కులు ఇన్‌ఫ్లో కొనసాగుతోందని హెచ్ఎల్‌సీ ద్వారా మోపిడి లింక్ ఛానల్ నుండి తుంగభద్ర జలాలు 40 క్యూసెక్కులు, హంద్రీనీవా కాలువ ద్వారా జీడిపల్లి జలాశయం నుండి కృష్ణా జలాలు 60 క్యూసెక్కులు చేరుతున్నాయన్నారు. డ్యాం నుండి కుడి కాలువ 35 క్యుసెక్కులు, విద్యుత్ ఉత్పత్తికు 130 క్యూసెక్కులు, తాగునీటి అవసరాలకు 55 క్యూసెక్కులు, గ్యాలరీ/ఎవబరేటింగ్ లాస్ 25 క్యూసెక్కులు తదితరాలు కలిపి 250 క్యూసెక్కులు అవుట్‌ఫ్లో కొనసాగుతోందని వారు వివరించారు.

దైవదర్శనానికి వస్తూ పరలోకానికి

- టిడిపి సానుభూతిపరుడు మృతి

రామగిరి, అక్టోబర్ 21 ప్రభాతవార్త

చంద్రశేఖర్ (ఫైల్‌ఫోటో)

మండలం దైవదర్శనం చేసుకుని స్వగ్రామానికి బయల్దేరి వెళ్తుండగా రోడ్డు ప్రమాదంలో కనగానపల్లి మండలం వేపకుంట గ్రామానికి చెందిన పెండ్లి జీవి కురుబ చంద్రశేఖర్ (57), కురుబ మజ్జిగ రామలింగ (54)దీపావళి పండుగ సందర్భంగా రామగిరి మండలంలోని పాపిరెడ్డిపల్లి సమీపంలోలగల అక్కమ్మగార్ల దర్శనం కోసంవచ్చారు. దైవదర్శనం చేసుకుని తిరిగి స్వగ్రామాఇనకి వెళ్తుండగాపేరూరు సమీపంలో వీరిద్దరు ద్విచక్ర వాహనంలో వెళ్తున్నారు. వెనుకనుంచి ట్రాక్టర్‌ద్విచక్ర వాహనాన్ని ఓవర్ టేక్ చేయబోయ

విద్యాశాఖ పథకాలపై అసిస్టెంట్ కలెక్టర్ ఆరా

అనంతపురం న్యూటౌన్, అక్టోబర్ 21 ప్రభాతవార్త

అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహోర్‌ను సన్మానిస్తునత్న డిఇఓ

శిక్షణలో భాగంగా అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహోర్ మంగళవారం జిల్లా విద్యాశాఖ కార్యాలయానికి వచ్చారు. జిల్లా విద్యాశాఖ అధికారి ఎం.ప్రసాద్ బాబు మొక్కను అందజేసి, శాలువాతో సత్కరించి స్వాగతం పలికారు. జిల్లా విద్యాశాఖ అధికారి ఛాంబర్‌లో కూర్చొని ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 1:30 గంటల వరకు విద్యాశాఖలో అమలవుతున్న పథకాలు, కార్యక్రమాలపైన ఆరా తీశారు. అదేవిధంగా డీఎస్సీ-2025 నియమకాలు, పదో తరగతి ఫలితాలపై కూడా ఆరా తీశారు. వీటిని బాగా అమలు చేస్తుండటంతో సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ డైరెక్టర్ మునిర్ అహ్మద్, పర్యవేక్షకులు, సిబ్బంది పాల్గొన్నారు.

కరువు భత్యం జీవోలు 60, 61లలో బకాయిల చెల్లింపులో చూపిన విధానాన్ని ఖండిస్తున్నాం

- ఎపిటిఎఫ్ 1938 అనంతపురం జిల్లా శాఖ

అనంతపురం న్యూటౌన్, అక్టోబర్ 21 ప్రభాతవార్త

శ్రీనివాస్ రెడ్డి

ఏపీటీఎఫ్ ప్రాతినిధ్యాలు, ఫ్యాప్టో పోరాటం తర్వాత ప్రభుత్వం గ్రూప్ ఆఫ్ మినిస్టర్లతో, ఆ తర్వాత ముఖ్యమంత్రితో చర్చలు జరిపిన తర్వాత ప్రధానంగా ఏర్పాటు చేయవలసిన పే రివిజన్ కమిషన్, బకాయిల చెల్లింపులను పక్కనపెట్టి కేవలం ఒకే ఒక్క డిఏ విడుదల చేయడం జరిగిందని ఎపిటిఎఫ్ 1938 నేతలు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మంగళవారం మాట్లాడుతూ.. ఇప్పటికే ఇది ఉద్యోగుల్లో, ఉపాధ్యాయుల్లో చాలా అసంతృప్తిని నిలబెట్టింది, దీనికి తోడు ఇచ్చిన ఒకే ఒక్క జిఓ డిఎ చాలా దారుణంగా ఉన్నదని ఎపిటిఎఫ్ అభిప్రాయపడుతోందన్నారు. 60,61 జీవోలు సాంప్రదాయానికి విరుద్ధంగా ఉన్నాయని వెంటనే సదరు జీఓలను సవరించాలని ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాస్ నాయక్ ఒక ప్రకటన ద్వారా ప్రభుత్వానికి డిమాండ్ చేయడం జరిగింది.

డిఏ అరియర్స్ పొందాలంటే రిటైర్ అవ్వాలి లేదా మరణించాలి

అనంతపురం న్యూటౌన్, అక్టోబర్ 21 ప్రభాతవార్త

పురుషోత్తం

డిఏ అనేది కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతి సంవత్సరం జనవరి, జులై మాసాల్లో పెరిగిన ధరల సూచికకు అనుగుణంగా ఇచ్చే భత్యం అని రిటైర్మెంట్ బెనిఫిట్ కాద డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ (డీటీఫ్) పక్షాన అధ్యక్ష, ప్రధాన కార్య దర్శులు మంజుల, పురుషోత్తంలు పేర్కొ న్నారు. మంగళవారం వారు మాట్లాడుతూ.. జీవితం నడుస్తున్నప్పుడు, దైనందిన అవసరాలు పెరుగుతున్నప్పుడు, డిఏ అనేది మనకు ఆర్థిక శక్తిని ఇస్తుంది. కానీ విచారకరం ఏమిటంటే ఎన్నో ఆశలు పెట్టుకున్న కూటమిప్రభుత్వం కూడా కనీసం మధ్యంతర భృతిని కూడా ప్రకటించలేదని అసంతృప్తి, నిరాశలోవున్న వేతన జీవులకు కేవలం కంటి తుడుపు చర్యగా ప్రకటించిన ఒక డిఏని కూడా ప్రభుత్వం ప్రస్తుత అవసరాలకు ఇవ్వకుండా రిటైర్మెంట్ తర్వాత లేదా మరణం తర్వాత ఇవ్వడం అనేది పూర్తిగా అసమంజసం అన్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి జీవోలను సవరించాలని ఉద్యోగ, పెన్షనర్ల బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు.

విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయండి

తహశీల్దారు శేషారెడ్డికి వినతిపత్రం అందిస్తున్న గ్రామస్తులు

శింగనమల, అక్టోబర్ 21 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని శింగనమల మరువకొమ్మ వద్ద రాత్రి వేళల్లో ప్రజలు ప్రయాణం చేయాలంటే తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారని సాయంత్రం ఆరు దాటిన వెంటనే చీకటి అలుముకుంటోందని, గతంలో పాత మరువకొమ్మ వద్ద సిసి కెమెరాలు ఉన్నందున ప్రజలు సౌకర్య వంతంగా ఎప్పుడైనా ప్రయాణించే వారని, 6 లైన్ల రోడ్ల విస్తరణలో భాగంగా నూతనంగా ఏర్పడిన శింగనమల క్రాస్‌లో రాత్రి వేళ ప్రజలు ప్రయాణం చేయాలంటే భయపడుతున్నారని ఇప్పటికైనా అధికారులు స్పందించి కచ్చితంగా సిసి కెమెరాలు, విద్యుత్ దీపాల సౌకర్యం కల్పించాలని ప్రజలు తహశీల్దారు శేషారెడ్డిని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజలు రామ్‌చరణ్ యాదవ్, మంగళ ఆదినారాయణ, బెస్త సుబ్బయ్య, ఓబుళేసు, రామాంజినేయులు, నారాయణ, నల్లప్ప తదితరులు పాల్గొన్నారు.

స్కూల్ గేమ్స్‌లో సత్తా చాటిన విద్యార్థులు

స్కూల్ గేమ్స్‌లో సత్తా చాటిన విద్యార్థులను అభినందిస్తున్న దృశ్యం

అనంతపురం న్యూటౌన్, అక్టోబర్ 21 ప్రభాతవార్త

స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ వారు అశోక్ నగర్‌లోని ఇండోర్ స్టేడియం వేదికగా నిర్వహించిన అనంతపురం అర్బన్ మండల చెస్ సెలక్షన్స్ 2025లో రఘు సైనిక్ స్కూల్ విద్యార్థులు ప్రతిభ చూపి డివిజన్ స్థాయికి ఎంపికయ్యారు. అండర్-17 బాలికల విభాగంలో ప్రథమ స్థానంలో అతీబా అఫ్నా, అండర్-14 బాలుర విభాగం 2వ స్థానంలో పర్వేజ్, 4వ స్థానంలో హర్షిత్, అండర్-14 బాలికల విభాగంలో 5వ స్థానంలో హర్షియ అంజుమ్‌లు నిలిచారన్నారు. ఈ సందర్భంగా ఎంపికైన విద్యార్థులను రఘు సైనిక్ స్కూల్ డైరెక్టర్స్ రఘు, గురు, లోకేష్, చెస్ కోచ్ మెహరాజ్ తదితరులు అభినందించారు.

డి.ఏ. జీవోను వెంటనే సవరించాలి

- ఆపస్ నేతలు

అనంతపురం న్యూటౌన్, అక్టోబర్ 21 ప్రభాతవార్త

దీపావళి కానుకగా స్వయానా ముఖ్యమంత్రి గారు మంత్రివర్గ ఉప సంఘం సమక్షంలో జాయింట్ స్టాఫ్ ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాల నాయకులను పిలిచి ఒక కరువు భత్యం ప్రకటించిన సందర్భంగా విడుదలైన ఉత్తర్వులోని నిబంధనలు ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్లను తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేశాయని ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం అనంతపురం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కళ్యాణి, ఎర్రిస్వామి పేర్కొన్నారు. మునుపెన్నడూ లేని విధంగా కరువు భత్యం అరియర్స్ బతికుంటే పదవీ విరమణ తర్వాత, ఆలోపు చనిపోతే మీ కుటుంబ సభ్యులకు చెల్లిస్తామనడం శోచనీయమని వెంటనే ఆ నిబంధనలను తొలగించి కరువు భత్యం ఉత్తర్వును సవరించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయుచున్నామన్నారు.

మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజుకు సన్మానం

ఎమ్మెల్యే ఎంఎస్.రాజును సన్మానిస్తున్న దృశ్యం

అనంతపురం కల్చరల్, అక్టోబర్ 21 ప్రభాతవార్త

లింగాయతులను ఓబీసీ జాబితాలో చేర్చేందుకు కృషి చేస్తానని మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్ రాజు అన్నారు. లింగాయతులను ఓబీసీ అంశాన్ని మొట్టమొదటిసారిగా అసెంబ్లీలో ప్రస్తావించిన మడకశిర ఎమ్మెల్యే, టీటీడీ బోర్డు మెంబర్ ఎమ్మెస్ రాజుని స్థానిక ఎస్సార్ గ్రాండ్ హోటల్‌లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వీరశైవ లింగాయత్ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్పర్సన్ స్వప్న ఆధ్వర్యంలో వీరశైవులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజు మాట్లాడుతూ.. ఈ విషయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, కేంద్రంలో ఉన్న బీసీమంత్రులతో చర్చిస్తామని ఆయన తెలియజేశారు. రాజకీయంగా, సామాజికంగా మరింత అభివృద్ధి చెందేలా బాధ్యతగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. తెలుగుదేశం పార్టీ ఇప్పటికే లింగాయతుల అంశాన్ని గుర్తించి, ఓబిసి చర్చింపు దిశగా పరిశీలన చేపట్టిందని పేర్కొన్నారు. వీరశైవ లింగాయత్ కార్పొరేషన్ చైర్పర్సన్ స్వప్న మాట్లాడుతూ.. ఒక బీసీ మహిళ అయిన నన్ను మొట్టమొదటిసారిగా వీరశైవ లింగాయత్ కార్పొరేషన్ చైర్ పర్సన్‌గా ఇచ్చినందుకు మొదటగా ముఖ్యమంత్రికి, మంత్రి నారా లోకేష్‌కి, నాకు సహకరించిన అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర్ ప్రసాద్, ఎంపీ అంబికా లక్ష్మీనారాయణకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రీనివాస్ మూర్తి, గుత్తి వీరేశ్, రాష్ట్ర సాధికార కమిటీ సభ్యులు శివరాజు, ఏఐవిఎం కమిటీ చైర్మన్ మల్లికార్జున, జిల్లా అధ్యక్షులు గోవిందరాజులు, ఏఐవీఎం చైర్మన్ శివానంద, అధ్యక్షులు సాంబశివ, స్వచ్ఛభారత్ డైరెక్టర్ మంజునాథ్, అనంతపురం జిల్లా, కర్నూలు జిల్లా వీరశైవులు పాల్గొన్నారు.

ఉద్యాన పంటల సాగులో మేలైన యాజమాన్య పద్ధతులపై శిక్షణ

- ఉద్యాన శాఖ అధికారి శైలజా

రైతులకు సూచనలు ఇస్తున్న ఉద్యాన శాఖ అధికారి శైలజా

శింగనమల, అక్టోబర్ 21 ప్రభాతవార్త

మండల పరిధిలోని కల్లుమడి, నిదనవాడ గ్రామ రైతు సేవా కేంద్రాల పరిధిలోని ఉద్యాన రైతులకు మంగళవారం ఉద్యాన పంటల సాగులో మేలైన యాజమాన్య పద్ధతులు, శిక్షణ కార్యక్రమం ఉద్యాన శాఖ అధికారి శైలజా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కృషి విజ్ఞాన కేంద్రం ఉద్యాన శాస్త్ర వేత్త డాక్టర్ త్రికల మాధవి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మామిడి, చీనీ తోటలను క్షేత్రస్థాయికి వెళ్లి పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులతో ఆమె మాట్లాడుతూ.. చీనీ, మామిడి తోటలు పెట్టే రైతుల కచ్చితంగా భూసార పరీక్షల ఆధారంగా నేల స్వభావాన్ని బట్టి ఎరువులు కావాల్సిన మోతాదులో మాత్రమే వాడాలని సూచించారు. ఉప్పు నీరు ఉన్న మామిడి తోటను గమనించి అలాంటి పంటలకు జిప్సం, మొక్కలకు నీరు పారే చోట వేయమని తెలిపారు. సూక్ష్మదాతువులు చాలా ముఖ్య పాత్ర వహిస్తాయని, పూత దశలోగాని, పంట దశలో గాని సెట్టు అయ్యే పరిస్థితుల్లో భారతీయ ఉద్యాన పరిశోధన స్థానం ఆసరగట్ట బెంగుళూరు వారు సిట్రస్ స్పెషల్ సూక్ష్మదాతువుల మిశ్రమాన్ని తయారు చేయడం జరిగిందని, దానిని చీనీ తోటలకు 5 గ్రాముల చొప్పున ఒక లీటరు నీటికి కలిపి స్ప్రే చేసుకోవాలని, అలాగే మామిడి పంటల్లో నత్రజని, సూపర్ పొటాషియం ప్రధాన ఎరువులుగా ఉంటాయని, సంవత్సరం మామిడి చెట్లకు 100 గ్రాముల నత్రజని, 100 గ్రాముల సూపర్, 100 గ్రాముల పొటాషియం ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రతి సంవత్సరం చెట్ల వయస్సును బట్టి మోతాదును పెంచుకోవచ్చన్నారు. అనంతరం ఉద్యాన శాఖ అధికారి శైలజా, నూతన సాంకేతిక పద్ధతుల ద్వారా చీనీ, మామిడి పంట సాగులో చేపట్ట వలసిన యాజమాన్యాలు, తెగులు నివారణ, చీడ పీడల నివారణపై రైతులకు అవగాహన కల్పించారు. రైతులు వాతావరణ అనుకూలాన్ని బట్టి మందుల స్ప్రే చేసుకోవాలని, అదే విధంగా మొక్కల ఎంపిక, తెగులు సోకిన మొక్కలను ఎంచుకోవాలన్నారు. ఉద్యాన శాఖ ద్వారా అమలు అవుతున్న ఉద్యాన పథకాల గురించి రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఉద్యాన అధికారి రమేష్, వ్యవసాయ అధికారిని నారాయణమ్మ, రైతులు పాల్గొన్నారు.

అక్రమంగా వేసిన కొట్టాలు తొలగించుకోండి

- విలేకరుల సమావేశంలో భూమి యజమానులు

విలేకరులతో మాట్లాడుతున్న భూమి యజమానులు

కూడేరు, అక్టోబర్ 21 ప్రభాతవార్త

బ్రాహ్మణపల్లి 93 సర్వేనెంబర్ భూమి యజమానులు మంగళవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ 93 సర్వే నంబర్లో అక్రమంగా కొట్టాలు వేసుకున్న అమాయక ప్రజలకు వెంటనే తొలగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ అధికారులు రెండు రోజులు గడువు ఇవ్వడం జరిగిందని, అందుచేత వెంటనే ఖాళీ చేసి పోవాలని వారు కోరారు. ఈ భూములు సోత్రియ భూములు 1918వ సంవత్సరం నుంచి మూడు నాలుగు దపాలుగా క్రయ విక్రయాలు జరిగిన లింక్ డాక్యుమెంట్ల ద్వారా 1943 వ సంవత్సరం మా తండ్రి నూతేటి హనుమంతప్ప, మా పెదనాన్న అయిన నూతేటి చిన్నవెంకటరమణప్ప, చిన్న రామప్ప, మా మామగారైన నరసింహారెడ్డి కలిసి 1784 ఎకరాలు కొన్నారు. డబ్బులు పుట్టని కాలంలో మా పెద్దలు రాత్రింబవళ్ళు కాయ కష్టం చేసి 40 కేజీల వేరుశెనక్కాయలు సంచి తొమ్మిది రూపాయలు ఉన్న కాలంలో కొంత సొమ్ము కూడగట్టి, ప్యాపిలి పొలంలో మాకు ఉన్న 70 ఎకరాలను భూమి అమ్మి మరికొంత సొమ్ము అదేవిధంగా మా మామగారు నరసింహారెడ్డి కాజీపురం కొట్టాల గ్రామం నందు ఉన్న 50 ఎకరాల భూమిని అమ్మి మొత్తం కలిపి దాదాపు 25000 వేలు పోగు చేసి సోత్రీయ భూములు 1784 ఎకరాలు కొన్నారు. ఈ సోత్రియ భూములకు చెక్ బందీలుగా రాచనపల్లి, కూడేరు, కమ్మూరు, తలుపూరు, పొట్టి చెరువు, గోటుకూరు గ్రామాలు హద్దులుగా ఉండేది. ఇందులో గవర్నమెంట్ భూమి ఒక ఎకరా కూడా లేదు. మేము కబ్జాదారులు కాదు ఈ సోత్రియ భూమికి నీరు అవసరమై 1918 సంవత్సరం పూర్వము సోత్రందారులు 93వ సర్వేనెంబర్‌లో చెరువు మాదిరిగా నిర్మించుకున్నారు. అమాయక ప్రజలను ప్రోత్సహించి దాదాపు ఒక్కొక్కరితో రూ.20 వేలు వసూళ్లు చేసి ఇల్లు స్థలాలు ఇస్తామని మోసం చేశారు. వారు బ్రాహ్మణపల్లిలోని మా భూముల్లోకి వెళ్లారు. మరి ఇలాంటి వారంతా ఒక్కొక్కరు రూ.10వేలు చొప్పున అక్కడ ఉన్న నాయకులకు చెల్లించి కొట్టాలు వేయడం జరిగింది, కేవలం నిత్యం ప్రజలను మోసం చేసే విధంగా అమాయకులను తప్పుడు మాటలతో ప్రోత్సహించి లక్షల రూపాయలు డబ్బులను వసూలు చేస్తున్నారు. మీరు ఇచ్చిన డబ్బులను మీరు వెనక్కి అడిగితే మీకు మరిన్ని మాయ మాటలు చెప్పి మోసగిస్తారు జాగ్రత్త అని తెలిపారు.

జిల్లా కలెక్టర్, ఎస్పీ ఆదేశాల మేరకు :

93 సర్వేనెంబర్ బ్రాహ్మణపల్లి భూములు ప్రైవేటు పట్టాల భూములు ఇది ప్రభుత్వ భూమి కాదు మీరు కొట్టాలు వేయడం అక్రమం మంగళవారం వరకు మీకు టైం ఇస్తున్నాం మీరు బయటకు వెళ్లి పోవాలి లేకపోతే క్రిమినల్ చర్యలు తీసుకుంటామని ఎమ్మార్వో పోలీస్ అధికారులు తెలియజేశారు. ఇది గమనించి మా భూమిలో కొట్టాలు వేసి ఆక్రమించిన వారందరూ తొలగించుకోవాలని భూమి యజమానులు విజ్ఞప్తి చేశారు.

దేశ చరిత్రలో తొలిసారిగా ఒక గ్రామాన్ని కబ్జా చేయాలని ప్రయత్నం

అనంతపురం రూరల్,అక్టోబర్ 21 ప్రభాతవార్త:

పాపంపేట పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో సమావేశమైన బాధితులు

దేశ చరిత్రలో తొలిసారిగా అనంత రూరల్ మండలం పాపంపేట గ్రామాన్ని కబ్జా చేయాలని కొంతమంది వ్యక్తులు ప్రయత్నం చేయడం జరుగుతుందని పాపంపేట పరిరక్షణ సమితి సభ్యులు, బాధితులు తెలిపారు. సోమవారంపాపంపేట పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో పార్టీ లకు అతీతంగా గ్రామ ప్రజల భారీ సమావేశం. పాపంపేట గ్రామ ప్రజల హక్కులు, ఆస్తుల రక్షణ కోసం పాపంపేట పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున గ్రామస్థులు బిజిర్ ఫంక్షన్ హాల్, కళ్యాణ్ దుర్గం రోడ్డు లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగావారుమాట్లాడుతూదేశ చరిత్రలోనేతొలిసారిగా ఒక గ్రామాన్ని పూర్తిగా కబ్జా చేయడానికిప్రయత్నంజరుగుతోందన్నారు.ఈ సమస్యను ఉద్యమ రూపంలోఎదుర్కోవాలని నిర్ణయం తీసుకున్నమని అదే విదంగా ఈ సమస్య పరిష్కారం కోసం ఐదుగురు సభ్యులతో ఉద్యమ కమిటీ ఏర్పాటు చేయడము జరిగిందని ఈ చట్టం లో అనేక అంశాలు 1910 నుండి 1967 మధ్యకాలంలో వివిధ డాక్యుమెంట్ల ఆధారంగా రైత్వారి పట్టాలు పొందిన వారి నుండికొనుగోలు చేసిన ఇళ్లు, స్థలాలు, లేఔట్లు ఉన్న ప్రజలకే హక్కులు ఉన్నాయనన్నారు. తప్పుడు సంతకాలు మరియు ఫోర్జరీ ధృవీక రణలు జరిగినట్లు నిర్ధారించారు. గతంలో రైత్వారి పట్టాలు లేని వ్యక్తులకు 100 ఎకరాల పొజిషన్ సర్టిఫికేట్లు ఇచ్చిన మండల సర్వేయర్, వీరో ఓ లను విధుల నుంచి తొలగించివారిపైన క్రిమినల్, చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం ను డిమాండ్,చేశారు.రిజిస్ట్రేషన్ ప్రక్రియలోఅక్రమంగా జిపిఏలు నమోదు చేసిన సబ్,రిజిస్ట్రార్, మరియు సహకరించిన జిల్లారిజిస్ట్రార్ భార్గవ్ ను విధుల నుంచి తొలగించి జి పి ఏలను రద్దు చేయాలని సమితి డిమాండ్, చేయడం జరుగుతుందన్నారు. మా సమస్యను పరిష్కరించకపోతే త్వరలో జిల్లా రిజిస్ట్రార్ మరియు తాసిల్దార్, కార్యాలయాలు ముట్టడిచేయడం జరుగుతుం దన్నారు. అప్పటికి మా సమస్య పరిష్కారం కాకపోతే మా సమస్యను రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి, పవన్ కళ్యాణ్, మంత్రి నారాలోకేష్,దృష్టికి తీసుకెళ్లాలని నిర్ణయం తీసుకున్న మన్నారు. ఈ కార్యక్రమంలో పాపంపేట పరిరక్షణ సమితి సభ్యులు, వందలాది మంది బాధితులు పాల్గొన్నారు.

దీపావళి సందడి మధ్య ఇరుసుల పందెం

ఇరుసుల పందెంలో గెలిచిన వారికి బహుమతి అందజేస్తున్న దృశ్యం

గార్లదిన్నె అక్టోబర్ 21ప్రభాతవార్త

దీపావళి పండుగను పురస్కరించుకుని గార్లదిన్నె మండలకేంద్రంలోని పాతకల్లూరు గ్రామంలో గ్రామ పెద్దల ఆధ్వర్యంలో సాంప్రదాయబద్ధంగా ఇరుసుల పందెం నిర్వహించారు. ప్రతి ఏడాది మాదిరిగానే ఈసారి కూడా పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొని ఉత్సాహంగా పందెం చూసి ఆనందించారు.ఈ సందర్భంగా నిర్వహించిన 6వ బ్యాచ్ పందెంలోమొదటి బహుమతి రూ.1000 చంద్ర సత్యసాయి జిల్లా, ధర్మవరం మండలం, మేడాపురం గెలుచుకున్నారు.రెండో బహుమతి నరసింహ అనంతపురం జిల్లా, కూడేరు మండలం, ఇప్పెరు గ్రామంకి దక్కింది.7వ బ్యాచ్ పందెంలో మొదటి బహుమతి రూ.1000 జనార్దన మేడాపురం గ్రామంగెలుచుకున్నారు.రెండో బహుమతి రూ.500 నరేష్ తోపుతుర్తి సాధించారు.పందెం ప్రాంగణం జనాలతో కిటకిటలాడింది. యువత, పెద్దలు పెద్ద ఎత్తున హాజరై ఉత్సాహంగా చప్పట్లతో పాల్గొని గ్రామోత్సవాన్ని మరింత ప్రాణం పోశారు.

బస్సును ఢీకొన్న కారు

ఆర్టీసీ బస్సును వెనుక నుండి ఢీ కొట్టిన కారు

గార్లదిన్నె అక్టోబర్ 21, ప్రభాతవార్త

జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం సంభవించింది. మంగళవారం మధ్యాహ్నం గార్లదిన్నె మండల పరిధిలో ప్రయాణిస్తున్న కారు వేగంగా వెళ్తూ ముందు వెళ్తున్న ఆర్టీసీ బస్సును వెనుకనుండి బలంగా ఢీకొట్టింది. ఢీ కొట్టిన తీవ్రతకు కారు పూర్తిగా బస్సు క్రింద ఇరుక్కుపోయింది.సంఘటనను చూసిన స్థానికులు వెంటనే పరుగెత్తి వచ్చి సహాయక చర్యలు చేపట్టారు. కారు లోపల చిక్కుకున్న వారిని బయటకు తీసేందుకు ప్రయత్నాలు కొనసాగించగా, పోలీసులు కూడా అక్కడికి చేరుకుని సహాయం చేశారు. ఈ ప్రమాదంలో కొందరికి స్వల్ప గాయాలు అయినట్లు సమాచారం.ప్రమాదానికి అతివేగమే కారణమై ఉండొచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు. శింగనమల సీఐకౌలుట్లయ్య, గార్లదిన్నె ఎస్సైమహ్మద్ గౌస్ భాషలు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

తెప్పోత్సవాన్ని విజయవంతం చేద్దాం

-ఎంపిడిఓ భాస్కర్

శింగనమల, అక్టోబర్ 21 ప్రభాతవార్త

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిడిఓ భాస్కర్

నవంబర్ 2న మండల కేంద్రంలోని శ్రీరంగరాయల చెరువులో నిర్వహించే తెప్పోత్స వాన్ని విజయవంతం చేద్దామని ఎంపిడిఓ భాస్కర్‌పేర్కొన్నారు. మంగళవారం ఆయన మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో మండల పరిధిలోని పంచాయితీ కార్యదర్శిలు, సోషల్ వెల్ఫేర్ అధికారులతో సమావేశం నిర్వహించారు. తెప్పోత్సవ కార్యక్రమాన్ని అధికారులందరూ సమన్వయంతో పని చేసి విజయవంతం చేద్దామని అన్నారు. అనంతరం పి-4 కార్యక్రమంపై సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపిడిఓ విజయ్‌కుమార్, ఎంఈఓ నరసింహరాజుజు, పి-4 కోఆర్డినేటర్ రామలింగ, ఏపిఓ భాగ్యలక్ష్మి, పశువైద్యాధికారి కిరణ్‌కుమార్‌రెడ్డి, మండల వ్యవసాయ అధికారి ఎన్.అన్వేష్‌కుమార్, మండల పరిధిలోని పంచాయితీ కార్యదర్శిలు సోషల్ వెల్ఫేర్ అధికారులు పాల్గొన్నారు.

ఘనంగా మనస్వి పుట్టినరోజు వేడుకలు

అనంతపురం రూరల్, అక్టోబర్ 21 ప్రభాతవార్త:

చిన్నారి మనస్విను ఆశీర్వదిస్తున్న కుటుంబ సభ్యులు,పెద్దలు

రాప్తాడునియోజకవర్గం, అనంత రూరల్ మండలం కాటిగాని కాలువ వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు మునీశ్వర్ రెడ్డి మనమరాలు మనస్వి పుట్టినరోజు వేడుకలు ఆయన నివాసంలో మంగళ వారం ఘనంగా నిర్వహిం చారు. మనస్వి, పుట్టినరోజు సందర్భంగా కుటుంబసభ్యులు, బంధుమిత్రులు, శ్రేయోభి లాషులు, పెద్దల సమక్షంలో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. మనస్వి ఇలాంటిపుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని అదే విధంగా చిన్నారి తల్లి నిండునూరేళ్లు ఆయురారోగ్యాలతో సంతోషంగా జీవించాలని, కుటుంబసభ్యులు,బంధుమిత్రులుశ్రేయోభిలాషి పెద్దలు ఆశీర్వదించారు.

ఎరువుల దుకాణంకు సోకజ్ నోటీసులు

- ఎరువులు కొన్న రైతులకు తప్పకుండా రసీదులు ఇవ్వాలి

- ఏ డి ఏ జిఎం అల్తాఫ్ అలీ ఖాన్.

అనంతపురం రూరల్, అక్టోబర్ 21 ప్రభాతవార్త

ఏడిఏ అల్తాఫ్ అలీ ఖాన్

కూడేరు మండలం కమ్మూరు గ్రామానికి చెందిన రైతు, అనంతపురం నగరంలోని బస్టాండ్ సమీపంలో ఉన్న శ్రీ సాయి గణేష్ దుకాణం లో ఈ నెల 15 తేదీన 2400/ విలువ గల ఎరువు లను కొని డబ్బులు చెల్లించి రసీదు అడుగగా అమర్యాదగా మాట్లాడి రసిదు ఇవ్వలేదు, దీని పైన సదరు రైతు కలెక్టర్, వారి కార్యాలయంలో ఈ నెల 18 ను సదరు దుకాణంపై ఫిర్యాదు చేశారని దీనికి సంబంధించిన అధికారులకు చర్యలు తీసుకోవాల్సిందిగా ఆదేశించారు, కలెక్టర్ ఆదేశాల మేరకు శ్రీ సాయి గణేష్ దుకాణం వారికి ఎరువు కొని డబ్బులు చెల్లించి నను రైతు కు రసీదు ఇవ్వకపోవడం ఎరువు ల నియంత్రణ ఆదేశం 1985 ప్రకారం ఉల్లంఘన క్రింద శ్రీసాయి గణేష్ దుకాణం వారికి మూడు రోజుల లోపల వివరణ కోరుతూ షోకాజ్ నోటీసు జారీ చేయడం జరిగిందని,కావునఅనంతపురం డివిజన్ పరిధిలో ఉన్న ఎరువులు, విత్తనాలు మరియు క్రిమి సంహారక మందులు డీలర్లకు విధిగా రైతులకు రసీదులు ఇవ్వాలని దీనిని ఉల్లంఘించిన వారిపై తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఏ డి ఏ జిఎం అల్తాఫ్ అలీ ఖాన్ తెలిపారు.

జై స్వరాజ్ పార్టీ రాష్ట్ర వ్యావసాయ కార్మిక సంఘం అధ్యక్షులుగా మేకల అమర్‌నాథ్ యాదవ్

శింగనమల, అక్టోబర్ 21 ప్రభాతవార్త

మండల పరిధిలోని పెద్ద జలాలపురం గ్రామానికి చెందిన మేకల అమర్‌నాథ్ యాదవ్, రాష్ట్ర వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షులుగా జై స్వరాజ్ పార్టీ జాతీయ అధ్యక్షులు కాసాని శ్రీనివాస్‌గౌడ్‌ను నియమించారు. వ్యవసాయ కార్మిక ఉద్యమాలో విస్తృత అనుభవం ఉన్న అమర్‌నాథ్ యాదవ్ మొదటి నుంచి జై స్వరాజ్ పార్టీలో పని చేస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా అనేక గ్రామాల్లో జై స్వరాజ్ పార్టీ తరుపున వ్యవసాయ కార్మిక పోరాటాలు నిర్వహించారు. తన పట్ల ఎంతో నమ్మకంతో జై స్వరాజ్ పార్టీ అనుబంధమైన వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులుగా నియమించిన జాతీయ అధ్యక్షులు కాసాని శ్రీనివాసరావుగౌడ్‌కు రాష్ట్ర నాయకులకు అమర్‌నాథ్ యాదవ్ కృతజ్ఞతలు తెలిపారు.

మల్లెల రామాంజినేయులుని పరామర్శించిన ఆలూరు ఎరిస్వామిరెడ్డి

శింగనమల, అక్టోబర్ 21 ప్రభాతవార్త

నివాళులు అర్పిస్తున్న ఆలూరు ఎరిస్వామిరెడ్డి

మండల పరిధిలోని ఆకులేడు గ్రామానికి చెందిన వైఎస్ఆర్‌సి

04ATP13_04ATP13.qxd 21-10-2025 PM 10:52 Page 1

కళ్యాణదుర్గం చెరువులకు సాగునీరు అందించడమే తన ముందు ఉన్న కర్తవ్యం

ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు

బోరంపల్లి గ్రామం వద్ద కాలువ పనులు పరిశీలిస్తున్న ఎమ్మెల్యే

కళ్యాణదుర్గం రూరల్ అక్టోబర్ 21 ప్రభాతవార్త

కళ్యాణదుర్గంప్రాంత జీవనాడి బీటీపీకాలువ పనులను సకాలంలో పూర్తి చేసి నియోజకవర్గంలోని చెరువులకు సాగునీరు అందించి అన్నదాతలను ఆదుకోవడమే తను ముందు ఉన్న కర్తవ్యం అని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు పేర్కొన్నారు మంగళవారం రూరల్ పరిధిలోని బోరంపల్లివద్ద చురుకుగా సాగుతున్న కాలువ పనులను పరిశీలించారు ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కల్యాణదుర్గం ప్రాంతం ఆర్థికంగా అభివృద్ధి చెందాలంటే చెరువులకు సాగునీరు అందించి బంగారు పంటలు పండించినప్పుడే సాధ్యమవుతుంద న్నారు. అన్నదాతలు ఆర్థికంగా నిలదొక్కుకోవడానికి ఇదొక్కటే మార్గం అన్నారు రాష్ట్ర ప్రభుత్వం నుంచి నిధులు ఆలస్యం అవుతాయని తెలిసినా పనులు ప్రారంభించి చురుగ్గా కొనసాగేలా చూస్తున్నామని .ఇప్పటికే కుందుర్పి బ్రాంచ్ కేనాల్ వైపు, బ్రహ్మసముద్రం మండలం వెస్ట్ కోడిపల్లి సమీపంలో, కళ్యాణదుర్గం మండలం బోరంపల్లి నుంచి దుద్దెకుంట వైపు మూడు చోట్ల పనులు శరవేగంగా చేపడుతున్నామన్నారు స్థానిక ఇంజనీర్లను పనుల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకొని సకాలంలో పూర్తి చేయాలని సూచించారు.

సోలార్ ప్రాజెక్టు కోసం భూముల గుర్తింపు సర్వే పూర్తి చేయాలి- జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ , సమావేశంలో పాల్గొన్న అధికారులు

అనంతపురం కలెక్టరేట్ అక్టోబర్ 21 ప్రభాతవార్త

సోలార్ ప్రాజెక్టు కోసం భూముల గుర్తింపు సర్వే పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో సోలార్ ప్రాజెక్టు కోసం భూసేకరణపై సంబంధిత శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కంబదూరు మండలంలో ఏర్పాటు చేస్తున్న సోలార్ ప్రాజెక్టు కోసం 5,276.81 ఎకరాల భూమిని గుర్తించగా, ఇందులో నెలకొన్న భూసమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఇప్పటివరకు 4,292.28 ఎకరాల గుర్తింపు పూర్తి కాగా, పెండింగ్ ఉన్న 984.53 ఎకరాల భూముల గుర్తింపు సర్వే పూర్తి చేయాలన్నారు. ప్రాధాన్యతగా తీసుకుని భూసమస్యల పరిష్కరించాలని, పూర్తి అయిన భూములకు సంబంధించి లీజు అగ్రిమెంట్ కూడా చేపట్టాలన్నారు. వీలైనంత వరకు రైతులను ఒప్పించి భూ సేకరణ చేయాలని, సమస్యలు రాకుండాచూసుకోవాలన్నారు. నెలాఖరు నాటికి మళ్లీ సమావేశం నిర్వహించడం జరుగుతుందని, అప్పటిలోగా భూముల గుర్తింపు పూర్తి చేయాలన్నారు. ఈ సమావేశంలో కళ్యాణదుర్గం ఆర్డీఓ వసంతబాబు, కలెక్టరేట్ ఈ సెక్షన్ సూపరింటెండెంట్ రియాజుద్దీన్, సర్వే ఎడి రూప్లనాయక్, ఎపి ఎన్.జి.ఈ.ఎల్ (ఎన్.టి.పి.సి) డెవలప్మెంట్ అధికారి కిషోర్ రెడ్డి, ఎల్డిఎం నరేష్ రెడ్డి, కంబదూరు తహసీల్దార్ బాలకిషన్, ఎన్.టి.పి.సి అధికారులు శివకుమార్, వినోద్ కుమార్, తదితరులు పాల్గొన్నారు. అనంతరం గుత్తి మండలంలో ఏర్పాటు చేసే సోలార్ ప్రాజెక్టుపై గుంతకల్లు ఆర్డీఓ, గుత్తి తహసీల్దార్, తదితరులతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గుత్తి మండలంలో ఏర్పాటు చేసే సోలార్ ప్రాజెక్టు భూముల గుర్తింపు సర్వే చేపట్టాలన్నారు. గుత్తి మండలంలోని బేతేపల్లి, ఊటకల్లు, ఊబిచర్ల, కరడికొండ, ధర్మపురం గ్రామాల పరిధిలో 2535.66 ఎకరాల భూమి గుర్తించాలన్నారు. ఈ సమావేశంలో గుంతకల్లు ఆర్డీఓ శ్రీనివాస్, గుత్తి తహసీల్దార్ పుణ్యవతి, తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీలో భోగస్ కూలీలను అరికట్టడానికే ఈకేవైసీ

-జిల్లాలో 5.87 లక్షల మందికిగాను 3.38 లక్షల మందికి ఈకేవైసీ పూర్తి -90 లక్షల లక్ష్యం పనిదినాల్లో 64 లక్షల పనిదినాలు పూర్తి చేశాం -మ్యాజిక్ డ్రైన్స్ కింద జిల్లాలో పైలట్ ప్రాజెక్టుగా ఐదు మండలాలు -జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ సలీంభాషా

మీడియాతో మాట్లాడుతున్న డ్వామా ప్రాజెక్టు డైరెక్టర్ సలీంభాషా. చిత్రంలో ఎంపీడీవో రవిప్రసాద్ ఉన్నారు.

ఉరవకొండ, అక్టోబర్ 21 ప్రభాతవార్త

ఉపాధి హామీ పథకంలో భోగస్ కూలీలను అరికట్టి నిజమైన వేతనదారులకు ఉపాధి కల్పించాలన్న ఉద్దేశంలో చేపట్టిన ఉపాధి కూలీల ఈకేవైసీ కార్యక్రమం జిల్లాలో ఇప్పటివరకు 60శాతం పూర్తి అయిందని మొత్తం 5.87 లక్షల మంది కూలీలకుగాను 3.38 లక్షల మందికి ఈకేవైసీ పూర్తి చేశామని జిల్లా నీటి యాజమాన్య సంస్థ (డీడబ్లూ ఎంఎ) ప్రాజెక్టు డైరెక్టర్ సలీంభాషా తెలిపారు. మంగళవారం ఆయన ఉరవకొండ మండల పరిషత్ కార్యాలయాన్ని సందర్శించి మండలంలో ఈకేవైసీ తదితర అంశాలపై ఎంపీడీవో రవిప్రసాద్, ఉపాధిహామీ ఏపీవో సూజాత సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా తనను కలిసిన విలేఖరులతో పీడీ సలీంభాషా మాట్లాడుతూ ఉరవకొండ మండలంలో 20,861 మంది కూలీలు ఉండగా ఇప్పటివరకు 39.08శాతం మాత్రమే ఈకేవైసీ పూర్తి అయిందని త్వరగా పూర్తి చేయాలని ఆదేశించామన్నారు. ఈకేవైసీ ద్వారా కూలీలు పనికి వచ్చినపుడు ఒకసారి పని నుండి పోతున్నపుడు మరొకసారి ఫేస్ యాప్‌లో హాజరు వేయాల్సి ఉంటుందన్నారు. జిల్లాలో 90 లక్షల పనిదినాలను లక్ష్యంగా పెట్టుకోగా ఇప్పటివరకు 64 లక్షల పనిదినాలు (73శాతం) పూర్తి అయ్యాయని వచ్చే ఏడాది మార్చి నాటికి లక్ష్యాన్ని పూర్తి చేస్తామన్నారు. జిల్లాలో కొత్తగా మ్యాజిక్ డ్రైన్స్‌ను చేపట్టడం జరిగిందని డ్రైన్ పొడవును బట్టి ఒక్కో డ్రైన్‌కు 65వేల రూపాయల నుండి 90వేల రూపాయల వరకు కేటాయిస్తున్నామన్నారు. పైలట్ ప్రాజెక్టుగా కూడేరు మండలంలోని ముద్దలాపురం, గుమ్మగట్ట మండలంలోని 75 వీరాపురం, పామిడి మండలంలోని పామిడి, యాడికి మండలంలోని కోనుప్పలపాడు, అనంతపురం రూరల్ మండలంలోని ఆకుతోటపల్లి గ్రామాలను ఎంపిక చేసుకొని డ్రైన్లను నిర్మించడం జరుగుతోందన్నారు. హౌస్ హోల్డ్ కంపోస్ట్ పిట్స్ మండలానికి 2వేల నుండి 3వేల మంజూరు చేయడం జరిగిందని ఇంటివద్ద స్థలం ఉన్నవారు ఎరువులను తయారు చేసుకోవచ్చని రెండు గుంతలు తవ్వుకోవడానికి ఒక్కో గుంతకు 3 పని దినాలను కేటాయించడం జరిగిందన్నారు. తడి పొడి చెత్తను అందులో వేసుకొని ఎస్‌డబ్లూ యీసీల తరహాలో ఇంటివద్దే ఎరువులను తయారు చేసుకొని తమ వ్యక్తిగత అవసరాలకు వినియోగించుకోవచ్చని తెలిపారు. క్యాటిల్ షెడ్స్ మంజూరు చేయడం జరుగుతోందని అవసరమైన వారు సంప్రదించాలన్నారు. ఉపాధి హామీ సామాజిక తనిఖీలో బయటపడ్డ అవినీతి, అక్రమాలకు సంబంధించి ప్రజా వేదికలో అదేశించిన రికవరీలు జరుగుతున్నాయని ఇప్పటివరకు ఈ ఏడాది 32శాతం వరకు రికవరీలు జరిగియాని పీడీ సలీంభాషా వివరించారు.

పిపిపికి వ్యతిరేకంగా ప్రజా ఉద్యమం మాజీ విప్ వెన్నపూస గోపాల్ రెడ్డి

అనంతపురం సిటీ అక్టోబర్ 21 ప్రభాతవార్త

ప్రభుత్వ మెడికల్ కళాశాలలను పిపిపి విధానంలో ప్రవేట్ సంస్థలకు కట్టబెట్టే ప్రయత్నం కు వ్యతిరేకంగా ప్రజా ఉద్యమం మొదలైందని మాజీ విప్ వెన్నపూస గోపాల్ రెడ్డి హెచ్చరించారు.మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి తీసుకు వచ్చిన 17 మెడికల్ కళాశాలలను ప్రైవేటుపరం చేస్తూ తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో భాగంగా మెడికల్ కాలేజీ ల ప్రైవేటీకరణకి వ్యతిరేకంగా మాజీ ఎమ్మెల్సీ ప్రభుత్వ విప్ వెన్నపూస గోపాల్ రెడ్డి తన కార్యాలయంలో నేతలతో కలిసి సంతకాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో జగన్మోహన్ రెడ్డి పోరాట ఫలితంగా రాష్ట్రానికి 17 ప్రభుత్వ మెడికల్ కళాశాలలు వస్తే వాటిని పేద మరియు నైపుణ్యం కలిగిన విద్యార్థులకు అందకుండా పేదలకు ప్రభుత్వ హాస్పిటల్ లను దూరం చేయాలన్న కుట్రతో కూటమి ప్రభుత్వం తీసుకొచ్చిన పిపిపి విధానాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు..ప్రభుత్వ నిర్ణయం మార్చకుంటే ప్రజా ఉద్యమంగా మార్చి కూటమి ప్రభుత్వానికి బుద్ధి చెప్పే రోజులు త్వరలోనే ఉన్నాయని హెచ్చరించారు,కార్యక్రమంలో ట్రేడ్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేవీ రమణ, నాయకులు ప్రభాకర్, ఆదినారాయణ చౌదరి మాజి ఎన్ జి ఓ నాయకులు ఓబుల్ రావ్, కొండారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, హరినాథ్ రెడ్డి, ప్రకాష్,విశ్వేశ్వర్ రెడ్డి, చెన్నకేశవులు తదితరులు పాల్గొన్నారు.

పట్టణానికి నలువైపులా కూరగాయల మార్కెట్ ఏర్పాటుకై చర్యలు

అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్న ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్

కదిరి, అక్టోబర్ 21 ప్రభాతవార్త

పట్టణ ప్రజల సౌకర్యార్థం పట్టణం నలువైపులా కూరగాయల మార్కెట్ ఉండేలా స్థల పరిశీలన చేయవలసిందిగా ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ మున్సిపల్ కమిషనర్ కిరణ్‌కుమార్‌ను ఆదేశించారు. మంగళవారం కదిరి మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్, ఆర్టిసి డిఎం, పట్టణ సిఐ, మండల విద్యాశాఖ అధికారులు, వ్యాపారస్తులతో ఎమ్మెల్యే సమీక్ష సమావేవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. బాలికల ఉన్నత పాఠశాల, కాలేజీ ఎదురుగా ఫోర్ వీలర్ వాహన దారులు ఏర్పాటు చేసుకున్న టాక్సీ స్టాల్‌ను విద్యార్థినీల భద్రత విషయంలో భాగంగా స్థానిక ఆర్టిసి డిపో ప్రాంగణంలో ట్యాక్సీ స్టాండ్ ఏర్పాటు చేసేవిధంగా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే ఇగ్బాల్ మార్కెట్ (కొలిమి మార్కెట్) దగ్గర మాంసపు, చికెన్ వ్యాపారస్తులతో మాట్లాడి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగని, పట్టణానికి దూర ప్రాంతంలో ఏర్పాటు చేసుకోవాల్సిందిగా ఎమ్మెల్యే తెలిపారు. సమావేశంలో ఆర్టిసి డిఎం మైనుద్దీన్, పట్టణ సిఐ డివి నారాయణరెడ్డి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

అనధికార లే ఔట్లను రెగ్యులరైజ్ చేసుకోండి

ఈనెల 23 వరకు గడువు

మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున

వివరాలను వెల్లడిస్తున్న కమిషనర్ మల్లికార్జున

హిందూపురం అక్టోబర్ 21 ప్రభాతవార్త

మున్సిపల్ పరిధిలో అనధికార లే అవుట్లను క్రమబద్ధీకరించుకోవడానికి ప్రభుత్వం కల్పించిన అవకాశం ఈ నెల 23తో గడువు ముగుస్తోందని, ఇప్పటి వరకు అనదికార లేఅవుట్లు వేసిన వారు వెంటనే ఎల్ఆర్ఎస్ కోసం ధరఖాస్తు చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున స్పష్టం చేశారు. మంగళవారం కమిషనర్ మల్లికార్జున తన చాంబర్లో ఎసిపి ఎం. చంద్రమ్మ, టిపిఓ అబ్దుల్ సత్తార్‌లతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. హిందూపురం పురపాలక సంఘ పరిధిలో దాదాపు 300 వరకు అనధికార లేఅవుట్లు గుర్తించడం జరిగిందన్నారు. ఇందులో ఇప్పటి వరకు ఎల్ఆర్ఎస్ కోసం 56 ధరఖాస్తులు వచ్చాయన్నారు. మిగిలిన వారు ఇప్పటి వరకు ధరఖాస్తులను చేసుకోలేదన్నారు. ఆయా యజమానులు రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలమేరకు అనధికార లేఔట్లు,ప్లాట్లు క్రమబద్ధీకరణపథకం సంబంధించిన గతంలో జారీ చేసిన జి.ఓ.యం.యస్.నెం. 10. యం.ఏ.యు.డి. (యం), తేదీ: 08012020ను జీఓను సవరిస్తూ జి.ఓ.యం.యస్.నెం. 134, యం.ఏ.యు.డి. (యం), తేదీ: 26072025 ద్వారా అనధికార లేఔట్లను లేదా అందులో ప్లాట్లను క్రమబద్ధీకరణ చేసుకునే అవకాశం కల్పించిందన్నారు. వాటికి సంబంధించిన అర్హత 30.06.2025 లోపు రిజిస్టర్ అయినప్లాట్లుమాత్రమే రెగ్యులరైజ్‌కు అర్హులు అవుతారని, లేఅవుట్ లో కనీసం ఒక ప్లాట్ అప్పటికే క్రయ విక్రయాలు జరిగినట్లు ఉండాలని సూచించారు. అనధికార లేఔట్లు, పాట్లు యజమానులు వెంటనే ధరఖాస్తు చేసుకోవాలన్నారు. దీనికోసం ప్రభుత్వం పలు రాయితీలు సైతం కల్పించింది అన్నారు. ధరఖాస్తు చేసుకొని అన్ని ఫీజులు చెల్లిస్తే 10 శాతం రాయితీ ఇవ్వడంతో పాటు ఓపన్ స్పేస్, సిఎల్ యు చార్జీలపై వర్తించదన్నారు. ఓపేన్ స్పేస్ అందుబాటులో లేకపోతే 50 శాతం రాయితీతో చెల్లించాల్సిన 14శాతంలో 7శాతంమాత్రమే చెల్లించాలన్నారు. వీటితోపాటు ఇతర రాయితీలను ప్రభుత్వం కల్పించిందన్నారు. అనుమతులు లేని లేఅవుట్లో ఉన్న ఇంటి స్థలాల్లో జరిగే నిర్మాణాలకు పురపాలక సంఘం తరపున ఎటువంటి అనుమతులు ఇవ్వడం జరగదన్నారు. దీంతో పాటు అలాంటి వారిపై పురపాలక చట్టం మేరకు చర్యలను తీసుకోవడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం ఇచ్చిన ఈ అవకాశాన్ని పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. వీటికి సంబంధించిన పూర్తి సమాచారం కోసం మున్సిపల్ కార్యాలయం లోని పట్టణ ప్రణాళిక విభాగంలో అసిస్టెంట్ సిటీ ప్లానర్ ను సంప్రదించాలని కమిషనర్ సూచించారు.

దీపావళి వేడుకలలో ఎమ్మెల్యే దగ్గుపాటి..

- కుటుంబసభ్యులతో కలిసి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

కుటుంబ సభ్యులతో కలిసి దీపావళి వేడుకలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకట ప్రసాద్

అనంతపురం, అక్టోబర్ 21 ప్రభాతవార్త బ్యూరో

ఈ దీపావళి ప్రతి ఒక్కరి జీవితాలలో వెలుగులు నింపాలని అనంతపురం శాసనసభ్యులు దగ్గుపాటి ప్రసాద్ ఆకాంక్షించారు. దీపావళి సందర్భంగా హైదరాబాద్‌లోని నివాసంలో, తన కుటుంబసభ్యులతో కలిసి దీపావళి వేడుకలలో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పాల్గొన్నారు. ఉదయం తన నివాసంలో లక్ష్మీదేవి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆ జగన్మాత ఆశీస్సులతో ప్రతి ఒక్కరిపై ఉండాలని కోరుకున్నారు.

ఎపి ఐద్వా ఆల్ ఇండియా డెమోక్రటిక్ ఉమెన్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శిగా సావిత్రి రాంభూపాల్

అనంతపురం, అక్టోబర్ 21 ప్రభాతవార్త బ్యూరో

క్రిస్సెంట్ (సిసిసి) విద్యాసంస్థల ఉపాధ్యాయులు సావిత్రి రాంభూపాల్ (సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు)ను ఆంధ్రప్రదేశ్ ఐద్వా ఆల్ ఇండియా డెమోక్రటిక్ ఉమెన్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా అనంతపురం పట్టణంలో కే.యం.షమీం షఫీ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు సావిత్రి రాంభూపాల్‌ని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున సిపిఎం పార్టీ నేతలు విద్యా సంస్థల ప్రతినిధులు, ఉపాధ్యాయులు పాల్గొని ఆమెకు శుభాకాంక్షలు తెలియజేశారు.

ఎపి ఐద్వా ఆల్ ఇండియా డెమోక్రటిక్ ఉమెన్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి సావిత్రి రాంభూపాల్

పరిటాల స్వగ్రామం వెంకటాపురంలో ఘనంగా దీపావళి వేడుకలు

- మనవడు, మనవరాలితో కలిసి బాణాసంచా కాల్చిన ఎమ్మెల్యే సునీత

కుటుంబ సభ్యులతో కలిసి దీపావళి వేడుకలను జరుపుకున్న రాప్తాడు శాసన సభ్యురాలు పరిటాల సునీతమ్మ

రామగిరి, అక్టోబర్ 21 ప్రభాతవార్త

రాప్తాడు ఎమ్మెల్యే సునీత స్వగ్రామం వెంకటాపురంలో దీపావళి వేడుకలు ఘనంగా జరిగాయి. ధర్మవరం టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ దంపతులతో పాటు జూనియర్ పరిటాల రవీంద్ర, అమైరా రవీంద్ర ఇతర కుటుంబ సభ్యులు ఈ వేడుకల్లో పాల్గొన్నారు. ముందుగా ఎమ్మెల్యే సునీత పరిటాల రవి చిత్ర పటం వద్ద దీపాలు వెలిగించి వేడుకలు ప్రారంభించారు. అనంతరం తన మనవడు జూనియర్ రవీంద్ర, మనవరాలు అమైరా రవీంద్రతో పాటు ఇతర చిన్నారులతో ఆమె మతాబులు, తారాజువ్వలు, చిచ్చుబుడ్డి, కాకరపువ్వొత్తులు కాల్చారు. కుటుంబ సభ్యులతో పాటు తన క్యాంప్ కార్యాలయంలో పని చేసే సిబ్బంది ఎంతో సందడిగా దీపావళి వేడుకలు జరుపుకున్నారు. ఈ దీపావళి పండుగ ప్రతి ఒక్కరి జీవితాల్లో వెలుగులు నింపాలని ఎమ్మెల్యే పరిటాల సునీత ఆకాంక్షించారు. చేసే ప్రతి పనిలోనూ విజయం సాధించి.. ఆ లక్ష్మీదేవి కృపాకటాక్షాలు ఉండాలని కోరుకున్నారు.

భక్త కనకదాస జయంతి రోజున ఘనంగా విగ్రహావిష్కరణ చేద్దాం.

- కురుబలు పెద్ద ఎత్తున తరలి వచ్చేలా ఆహ్వానించండి - కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు

కురువ సంఘం నాయకులతో సమావేశమైన ఎమ్మెల్యే సురేంద్రబాబు

కళ్యాణదుర్గం, అక్టోబర్ 21 ప్రభాతవార్త:

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భక్త కనకదాస జయంతి నవంబర్ 8 వ తేదీన నిర్వహిస్తోందని, అదే రోజున కంబదూరు రింగ్ రోడ్డులో ఏర్పాటు చేసిన భక్త కనకదాసు విగ్రహాన్ని ఆవిష్కరించేందుకు ఏర్పాట్లు చేద్దామని కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు సూచించారు. భక్త కనకదాసు జయంతిని రాష్ట్ర ప్రభుత్వం లాంచనాలతో నిర్వహిస్తున్నందున భావితరాల నాయకుడు, యువ నేత రాష్ట్ర విద్యా, ఐటీ శాఖ మంత్రివర్యులు నారా లోకేష్ చేతుల మీదుగా ప్రారంభించేలా ఆహ్వానిద్దామని ఎమ్మెల్యే సురేంద్రబాబు పేర్కొన్నారు. మంగళవారం స్థానిక ప్రజా వేదికలో రాష్ట్ర నాయకులతో పాటు, నియోజకవర్గ నాయకులతో ఎమ్మెల్యే భక్త కనకదాసు విగ్రహ ఆవిష్కరణ పై చర్చలు జరిపా రు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సురేంద్రబాబు మాట్లాడుతూ భక్త కనకదాస సర్కిల్ అభివృద్ధి చెందేలా ఒక బస్ స్టాప్ ఏర్పాటు చేసి కనకదాససర్కిల్‌బస్టాప్‌గా నామకరణం చేద్దామని, అలాగే బళ్లారి మిట్ట నుంచి వాల్మీకిసర్కిల్, కనకదాస సర్కిల్ మోడల్ స్కూల్ వరకు హైమస్‌లైట్లు ఏర్పాటుచేయబోతున్నామని తెలిపారు. మహిళలు పెద్దసంఖ్యలో వచ్చేలాచూడాలని, కురుబల సాంప్రదాయం ప్రకారం విగ్రహావిష్కరణ చేసేలా అన్ని రకాలుగా ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు బోరంపల్లి ఆంజనేయులు తాలూకా కురువ సంఘం నాయకులు నాగరాజు వివిధ మండలాల నుండి విశేషంగా తరలివచ్చిన కురుబలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

పోలీసు అమర వీరుల సంస్కరణ దినోత్సవం

15 మంది పోలీసు కుటుంబాలకు కారుణ్య నియామకాలు

కారుణ్య ఉద్యోగ నియామక పత్రాలు అందిస్తున్న జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్

అనంతపురం కలెక్టరేట్ అక్టోబర్ 21 ప్రభాతవార్త

జిల్లా ఎస్పీ పి.జగదీష్ ప్రత్యేక చొరవతో వారం రోజుల్లోనే సిద్ధం చేసి మంగళవారం డిపిఓ ఆవరణలో జరిగిన పోలీసు అమర వీరుల సంస్మరణ దినం వేడుకలో 15 మందికి కారుణ్య నియామకపు ఉత్తర్వులను జిల్లా కలెక్టర్ ఆనంద్ అందజేశారు. కుటుంబ పెద్ద దిక్కులను కోల్పోయి బాధల్లో ఉన్న మాకు ఉద్యోగాలిచ్చి ఊరట నివ్వడం ఆనందంగా ఉందని ప్రత్యేక చొరవ చూపిన అనంతపురం రేంజ్ డి.ఐ.జి, జిల్లా ఎస్పీలకు మరియు నియామకపు ఉత్తర్వులు అందజేసిన జిల్లా కలెక్టర్ కు పోలీస్ కుటుంబాలు ధన్యవాదాలు తెలియజేశారు. కారుణ్య నియామకం కింద ఉద్యోగాలు పొందిన పోలీసు కుటుంబ సభ్యుల వివరాలు ఇలా ఉన్నాయి. గాండ్ల పవన్ , బి సుజాత, టి వైష్ణవి, బి ప్రకాశ్, ఎస్ మహమ్మద్ కాసిం, ఎం చరణ్ సాయి బాలాజీ, జి వనిత, ఎం సాయి దీపక్ రెడ్డి, బి సాయి పవన్, కె మహబూబ్ బాషా, బి, రాహుల్, ఎం అంజలి, కె సాయి మధుసూదన్ గౌడ్ , సి భాను ప్రకాశ్, భాను ప్రభాకర్ ఉద్యోగ నియామక పత్రాలు అందుకున్న వారిలో ఉన్నారు. వీరు జిల్లా కలెక్టర్ , డి.ఐ.జి, ఎస్పీలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఒకే రోజు 15 మంది పోలీసు కుటుంబాలకు కారుణ్య నియామకం కింద ఉద్యోగాలు ఇవ్వడం జిల్లా పోలీసు చరిత్రలో నిలిచిపోతుందని ఉత్తర్వులు జారీ చేసిన జిల్లా కలెక్టర్ ఆనంద్ మరియు ప్రత్యేక చొరవ చూపిన అనంతపురం రేంజ్ డి.ఐ.జి డాక్టర్ షిమోషి, జిల్లా ఎస్పీ పి.జగదీష్ జిల్లా పోలీసు అధికారుల సంఘం అడహక్ కమిటీ సభ్యులు సాకే త్రిలోక్ నాథ్ , రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆర్ ఎస్ ఐ జాఫర్, జిల్లా కమిటీ సభ్యులు సుధాకర్ రెడ్డి, గాండ్ల హరినాథ్ , లక్ష్మినారాయణలు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. పోలీసు సిబ్బంది మరియు వారి కుటుంబ సభ్యుల సంక్షేమం కోసం డిఐజి, ఎస్పీలు పలు కార్యక్రమాలు అమలు చేస్తుండటం పట్ల హర్షం వ్యక్తం చేశారు.. పోలీసుశాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుంది .. పోలీసు అమర వీరుల కుటుంబాలకు చెక్కులు అందజేతకుటుంబ పెద్ద దిక్కును కోల్పోయామని అధైర్య పడకండి మీకు అండగా పోలీసుశాఖ ఉంటుందని అనంతపురం రేంజ్ డి.ఐ.జి డాక్టర్ షిమోషి , జిల్లా కలెక్టర్ ఆనంద్ , జిల్లా ఎస్పీ పి.జగదీష్ జిల్లాలోని పోలీసు అమర వీరుల కుటుంబాలకు భరోసానిచ్చారు. పోలీసు అమర వీరుల కుటుంబాలలో ఏవైనా సమస్యలున్నా ప్రభుత్వ ప్రయోజనాలు అందకపోయినా తమ దృష్టికి తీసుకురావాలని డిఐజి, కలెక్టర్ , ఎస్పీలు తెలియజేశారు. అనంతరం అసాంఘిక శక్తుల చేతుల్లో చనిపోయిన నలుగురు పోలీసు కుటుంబాలకు మరియు గత ఏడాదిగా వివిధ కారణాలతో చనిపోయిన ఏడుగురు పోలీసులు మరియు ఆరుగురు హోంగార్డుల కుటుంబాలకు కలిపి మొత్తం 1.40 లక్షలను చెక్కుల రూపంలో ఆయా కుటుంబ సభ్యులకు అందజేశారు.

ఏఎస్పీపై నిప్పులు చెరిగిన జేసీ

మొదటిపేజీ తరువాయి... ఇలాంటి అధికారిని చూడలేదని, కానిస్టేబుల్, ఎస్సై, సీఐలు లేకపోతే బయటికి రాలేవని ఏఎస్పీని జేసీ విమర్శించారు. పోలీసుకే నీవు మచ్చ అని, నీవు ఏఎస్పీ హోదాకు తగవని, ఏ రోజైనా పోలీసు దస్తుల్లో కనిపించావాఅంటూ ఏఎస్పీని జేసీ ఎద్దేవాచేశారు. పెద్దవాళ్లను చూసి, ఎస్పీని చూసి ఊరుకున్నామని, లేదంటే నీ ఇంటిలోకి దూరేవాళ్లమని జేసీ హెచ్చరించారు. రాజకీయ నాయకులైనా, పోలీసులైనా ప్రజలతో మమేకమైతేనే గట్టెక్కేదని, అసలు నీకు ఏమి తెలుసురా, ఆ యూపీ నుంచి వచ్చావేమో..వారికసలే బుద్ధిలేదంటూ జేసీ ఏఎస్పీనుద్దేశించి వ్యాఖ్యానించారు. ఐపీఎస్ ఎలా పాస్ అయ్యావని, మీ కానిస్టేబుల్ చెబితేనో, ఎస్సై చెబితేనో, సీఐ చెబితేనో నేర్చుకో, నీవు బాస్ కాదు ప్రజా సేవకునివి అంటూ ఏఎస్పీపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మీ ఇంటి ముంగిటకు వచ్చి కూర్చుంటే జవాబులేదా..నీవు ఏమి గొప్పరా..ఎస్పీని చూసి వదిలిపెట్టాం..పోలీసు అయితే ఏమి గొప్ప..మీకున్న రివాల్వార్‌లే మాకూ ఉంది..లైసెన్స్ అంటే ఏమి..టు కిల్ అంటూ ఏఎస్పీని హెచ్చరించారు. మర్యాద నేర్చుకో..నీకు చాలా భవిష్యత్తు ఉంది..కనీసం ప్రోటోకాల్ పాటించకుండా కలెక్టర్ వచ్చినా ఆర్మీ దుస్తుల్లో హీరోలా వస్తావా అంటూ జేసీ మండిపడ్డారు. తాడిపత్రి ప్రజలతో సంతకాలు చేసి డీఐజీ, ఐజీలకు పంపుతామని, త్వరలోనే తాఖీదులు పంపుతాను సమాధానం చెప్పుకోమని జేసీ హెచ్చరించారు.

పోలీసుల జోలికి వస్తే కాళ్లు విరగ్గొడ